# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 1-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:85 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ముంబై గెలిచినా..


గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ విజయం సాధించినప్పటికీ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఓ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం రోహిత్ మాట్లాడుతూ.. తాను ఇంకా కొన్ని పనులు చేసి ఉండాల్సిందని, అలా జరిగి ఉంటే ఫలితం మరింత సంతృప్తికరంగా ఉండేదని వ్యాఖ్యానించాడు.

## 'అప్పుడు తలుపులు మూసుండాలి

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు సంబంధించిన ఓ వీడియో ఇటీవల ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొట్టింది. ఆ వీడియోలో ఆయన భార్య బ్రిగెట్టా.. మెక్రాన్ ముఖాన్ని నెట్టివేసినట్టు కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ సరదా వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, ఈ వీడియోపై మెక్రాన్ కూడా వివరణ ఇచ్చారు.

## దేశంలో 3,395 కరోనా కేసులు..

- దేశంలో గత 24 గంటల్లో నలుగురు కరోనాతో మృతి
- కొత్తగా 685 మందికి కొవిడ్ నిర్ధారణ
- కేరళలో అత్యధికంగా 1,336 యాక్టివ్ కేసులు నమోదు
- ఆందోళన అవసరం లేదు, అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన


15

దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యాక్టివ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండగా, గత 24 గంటల్లో నలుగురు ఈ మహమ్మారి కారణంగా మరణించారు. దీంతో అధికార వర్గాలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి. అయితే, ప్రస్తుత ఇన్ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు.

## కేసీఆర్‌కు అండగా తెలంగాణ జాగృతి ఉంటుంది

- కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి ప్రస్థానమన్న కవిత
- సీఎం రేవంత్ రెడ్డి 'జై తెలంగాణ' నినాదం చేయాలని డిమాండ్
- నదీ జలాలపై జూన్ 2న ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్


15

బనకచర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిని తరలించుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.

## కవిత వ్యవహారం ఓ ఫ్యామిలీ డ్రామా

- బీఆర్ఎస్‌లో "కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్" నడుస్తోందని ఎద్దేవా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసే పనిచేస్తున్నాయని ఆరోపణ
- వేములవాడ రాజన్న గోశాలలో కోడెల మృతిపై విచారం వ్యక్తం చేసిన సంజయ్


15

## వాట్సాప్ ద్వారా ఏపీ డీఎస్సీ హాల్ టికెట్లు..

- ఏపీలో 16,347 టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ
- జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు



15


15

## పహల్గామ్ దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

- భారత నారీశక్తిని సవాల్ చేసి ఉగ్రవాదులు వినాశనం కొనితెచ్చుకున్నారన్న ప్రధాని
- ఉగ్రవాదులను పోషించేవారికీ భారీ మూల్యం తప్పదని ప్రధాని హెచ్చరిక
- రాణి అహల్యాబాయి 300వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ ప్రసంగం
- 'ఆపరేషన్ సిందూర్'లో భారత నారీశక్తి కీలక పాత్ర పోషించింది

మే31,(నిజం చెపుతాం) పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత నారీశక్తి కీలక పాత్ర పోషించిందని, ఈ చర్య ద్వారా ఉగ్రవాదులు తమ వినాశనాన్ని తామే కొని తెచ్చుకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఆపరేషన్‌లో పలువురు మహిళా అధికారులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీని గల్లంతు చేశారని ఆయన ప్రశంసించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా శనివారం భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో ప్రధాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులే కాకుండా, వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని పేర్కొన్నారు.

## గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ..

- అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం
- రంగారెడ్డి జిల్లా ఎంకేపల్లి గోశాల డిజైన్లకు త్వరలో ఆమోదం
- గోశాలల ఏర్పాటుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- తొలి విడతలో వర్సిటీలు, ఆలయ భూముల్లో నిర్మాణాలు


15

## యుద్ధ విషయాల్లో పారదర్శకత అవసరం

- రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ అన్నారని, ఆయన్నేమంటారని ప్రశ్న
- పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా చెప్పాలన్న ఉత్తమ్
- యుద్ధ విమానాల కొరత దేశ భద్రతకు మంచిది కాదని ఆందోళన


15

## మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత...

- ఓపల్ సుచాతకు కిరీటాన్ని అలంకరించిన మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా
- ఇది 72వ ప్రపంచ సుందరి పోటీ
- ఫస్ట్ రన్నరప్‌గా మిస్ పోలెండ్, సెకండ్ రన్నరప్‌గా మిస్ పోలాండ్
- మూడో రన్నరప్‌గా నిలిచిన మిస్ మార్టినిక్

హైదరాబాద్,మే31,(నిజం చెపుతాం) ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ అందాల పోటీల్లో ఈ ఏడాది థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత చువాంగ్ విజేతగా నిలిచారు. తన పేరును ప్రకటించగానే ఓపల్ సుచాత భావోద్వేగానికి లోనయ్యారు. 2025 సంవత్సరానికి గాను ప్రపంచ సుందరి కిరీటాన్ని ఆమె కైవసం చేసుకున్నారు.



15

## పాక్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ షీల్డ్'..

- పౌర రక్షణ మాక్ డ్రిల్స్ ప్రారంభం
- జాతీయ భద్రతా సన్నద్ధతను పెంచడమే ప్రధాన లక్ష్యం
- పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, జమ్మూకశ్మీర్, హర్యానా, చండీగఢ్‌లో కసరత్తు
- వైమానిక దాడులు, బ్లాక్‌అవుట్‌ల నమూనా ప్రదర్శన


15

## మహేశ్ గౌడ్ వి చిల్లర వ్యాఖ్యలు

- బీఆర్ఎస్ మాజీ నేతలను వ్యక్తిగతంగా ఎన్నడూ కలవలేదని క్లారిటీ
- ఈటలతో హరీశ్ భేటీ అయ్యారన్న కాంగ్రెస్ నేత మహేశ్ గౌడ్
- మహేశ్ గౌడ్ ఆరోపణలను ఖండించిన హరీశ్ రావు


15

## ధనిక రాష్ట్రాల కంటే ఏపీనే గ్రేట్...

- కాట్రేనికోన మండలం చెయ్యేరులో పింఛన్ల పంపిణీ
- ధనిక రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ పింఛన్లు ఇస్తున్నామన్న సీఎం

ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం చెయ్యేరులో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. పింఛన్లు పెంచుతామని చెప్పి... ఇచ్చినమాట నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఫించన్లను రూ. 3వేల నుంచి రూ. 4 వేలకు పెంచామని తెలిపారు.



## తిరుమల భద్రతకు పటిష్ట చర్యలు..

- తిరుమలలో భద్రత పెంపుపై ఉన్నతస్థాయి సమీక్ష
- డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీటీడీ ఈవో శ్యామలరావు భేటీ



తిరుమల క్షేత్రం, పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం కీలక సమావేశం జరిగింది. దేశంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, తిరుమల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జరిగిన ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) జె. శ్యామలరావు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక శారీరక వికాసానికి దోహదపడతాయని



**- ధనుంజనేయులు**

ఆలేరు మే 31 (నిజం చెపుతాం)క్రీడలు మానసిక శారీరక వికాసానికి దోహదపడతాయని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే.ధనుంజయులు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని షారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిబిరం మరియు జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ఉచిత శిబిరం ముగింపు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతి రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే.ధనుంజయులు హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక వికాసానికి దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు రెండు శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పిస్తుందని,క్రీడాకారులు అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.ఉచిత వేసవి క్రీడా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్య రామ్ నర్సయ్య అందరికీ క్రీడా దుస్తులను అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత అధికారి నికిత పుష్ప మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య,మాజీ సర్పంచ్ బండ పద్మా పర్వతాలు,స్కూల్ చైర్మన్ పుట్టల జ్యోతి రామ్ నరసయ్య,ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ ,దివాకర్,రాకేష్,ప్రణయ్,ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు కామ్రేడ్ లింగయ్య 4వ వర్ధంతి వేడుకలు

**- భూస్వాముల పెత్తందారులకు వ్యతిరేక పోరాటం**

**- ప్రజా సమస్యలపై ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 31(నిజం చెపుతాం)కామ్రేడ్ లింగయ్య 4వ వర్ధంతి సందర్భంగా మోటకొండూరు మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో కార్యవర్గ సభ్యులు,పల్లె వెంకన్న,గ్రామ శాఖ సెక్రెటరీ సుదగాని వెంకన్న,సహాయక సెక్రెటరీ పల్లె శ్రీనివాస్, మాట్లాడుతూ...వర్టూరు గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు గట్టికొప్పుల లింగయ్య వర్ధంతి కార్యక్రమాన్ని జూన్ 1వ తేదీన మండల కమిటీ, గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని మండల స్థాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు హాజరై విజయవంతం చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా వారు కీర్తిశేషులు కామ్రేడ్ లింగయ్య, బడుగు బలహీన నిరుపేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా వారి వెన్నంటూ ఉండి, 1946–1951సంవత్సర మధ్య కాలంలో తన18 సంవత్సరాల వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం పొంది. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలతో గ్రామస్థాయిలో రైతు సభలను నిర్వహించి రైతులందరినీ సంఘటితం చేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,భూస్వాముల పెత్తందారులకు వ్యతిరేకంగా అహర్నిశలు పోరాటం చేశారని అన్నారు. పేద ప్రజలు ఆనాడు ఆరుగాలం కష్టపడి గ్రామాల్లో దుక్కి దున్ని వ్యవసాయం చేసి పంట పండిస్తే చేతికొచ్చే సమయంలో భూములపై అక్రమంగా భూషిస్తుల పేరిట,పన్నుల పేరుతో నిలువునా దోచుకుంటున్న నైజాం పాలకులపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘాలుగా ఏర్పాడి వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారు అని అన్నారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యునిగా అనేక ప్రజా సమస్యలపైన పోరాటం చేశారు.ఇదే వట్టూరు భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ గా, నీటి సంఘం




చైర్మన్ గా ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. మా మధ్య ఆయన లేకపోయిన వారు పేదలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి అని ఆయన లేని భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు ఏర్పడిందని కామ్రేడ్ లింగయ్య స్ఫూర్తితోనే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సెక్రెటరీ సుదగాని వెంకన్న,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న,సహాయక కార్యవర్గ సభ్యులు పల్లె శ్రీనివాస్,కర్ర సిద్దులు,నల్ల రాములు,గువ్వ వెంకన్న పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి సరైన లింకు రోడ్లను వేయించండి గ్రామ యువకులు

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి**





సంస్థాన్ నారాయణపురం,గుజ్జ,మే31,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో లింక్ రోడ్ల నిర్మాణం జరగడంలేదని గ్రామ యువకులు ఆ రోడ్ల వెంట పాదయాత్ర నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద దీక్షతో నిరసన వ్యక్తం చేశారు.కొన్ని సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధిని పట్టించుకునే ప్రజా ప్రతినిధి కరువయ్యారని,ఇక్కడ ఎన్నికల ప్రచారానికి వచ్చే వివిధ పార్టీల నాయకులు వచ్చిన ప్రతిసారి హామీలు ఇస్తారు కానీ రోడ్ల నిర్మాణం మాత్రం చేపట్టడం లేదు,దయచేసి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇప్పుడైనా మా గ్రామానికి ఉన్న ప్రధాన సమస్య అయిన గుజ్జ నుండి చల్మడ,గుజ్జ నుండి ఏపూరు,గుజ్జ నుండి లింగ వారి గూడెం,గుజ్జ నుండి కోతులారం,ఈ రోడ్లన్నీ సాంక్షన్ చేయించాలని గ్రామంలోని యువకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను,చిన్నం ప్రశాంత్ కుమార్,బొద్దుల సాంబశివరావు,ఏనుగుల బాబు, చిన్నం రాజీవ్,పడసనబోయిన శంకర్,బంగారు వేణు,శ్రీపతి సమరసింహారెడ్డి,పోలోజు ప్రకాష్,వెలిజాల శ్రీకాంత్,పరసనబోయిన లింగస్వామి,దోటి సీతారాం,గోపరాజు మని, వెలిజాల మహేష్,పోలోజు శివ,గ్రామ ప్రజలు,పాల్గొన్నారు

# చౌటుప్పల్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో “ప్రపంచ పొగాకు నిరోధక”దినోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహంతి వైష్ణవి**

చౌటుప్పల్,మే31 (నిజం చెపుతాం)చౌటుప్పల్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి మహంతి వైష్ణవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకులో “నికోటిన్”అనే పదార్థం ఉండడంవల్ల గుండె సంబంధిత,శ్వాస,క్యాన్సర్ సంబంధించిన వ్యాధులు సంభవించే ప్రమాదం ఉంది.కాబట్టి ఇటువంటి ఆరోగ్య సమస్యల వల్ల మనుషులు అకాల మరణం చెందడం జరుగుతుందన్నారు.లక్షలాది కుటుంబాలను చిన్నాభిన్నం చేసే ఇటువంటి హానికరమైనటువంటి అలవాట్లు ఉంటే వెంటనే మానేయాలని,అదేవిధంగా అలవాటు ఉన్నవారికి మనం



అర్థమయ్యే విధంగా చెప్పాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు.బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం వల్ల చేసిన వారి కంటే చుట్టుపక్కల ఉన్నవారికి ఆరోగ్యపరంగా ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు.బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం నేరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి,



కోశాధికారి జల్లా రమేష్,కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూమ్ పాషా, మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్,ఉడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి,తాడూరి పరమేష్, గంగాదేవి రవీందర్,మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఎస్సై నర్సిరెడ్డి,మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల కన్నీటిని తుడిచేందుకే భూ భారతిని తీసుకోవచ్చాం

**- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా పెదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం తీసుకున్నాం.ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

డిండి మే 31, నిజంచెపుతాం :డిండి మండలం చెరుకు పల్లి గేట్ వద్ద శ్రీ రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన డిండి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల గ్రామాల వారిగా ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో దేవరకొండను రాష్ట్రంలోనే ఒక గొప్ప ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.దేవరకొండను ఒక అద్భుతమైన ప్రాంతంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అంకితం చేసే వరకు నిద్పోనని, అందుకు అండగా నిలబడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గత పదేళ్ల కాలంలో డిండి పూర్తిగా కుంటుపడిందని చెబుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎదుల రిజర్వాయర్ నుంచి డిండి రిజర్వాయర్



కి నీటిని తీసుకోవడం కోసం ప్రభుత్వం నుంచి 1800 కోట్ల రూపాయలు మంజూరు చేయించి,టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని,త్వరంలో పనులు ప్రారంభిస్తునట్లు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, దేవరకొండ నియోజక వర్గానికి అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు,ఆ తర్వాత అభివృద్ధి విషయంలో అందరినీ కలుపుకుని పనిచేస్తామని, అభివృద్ధి రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలోఎన్నిసార్లయినా ముఖ్య మంత్రి గారిని కలుస్తానని పునరుద్ఘాటించారు.ప్రభుత్వం రైతు, మహిళాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని,రుణ విముక్తులను చేయడానికి



రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సహాయం కింద రైతు భరోసాను 10 నుంచి 12 వేలకు పెంపు మద్దతు ధరతో పాటు ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లింపు, భూమిలేని వ్యవసాయ నిరుపేదలకు 12 వేల చొప్పున సహాయం అందిస్తున్న విషయాలను శాసనసభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,జిల్లా నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ యస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణ తరగతుల సర్టిఫికెట్స్ అందజేత



ఆలేరు మే 31 (నిజం చెపుతాంవిద్యతో పాటు అన్ని రంగాల్లో యువత నైపుణ్యం పొందాలని పటేల్ వంశి రెడ్డి అన్నారు.శనివారం ఆలేరు వీ.ఆర్ ఎడ్యుకేషనల్ ఇంటిట్యూటీ అండ్ ఆర్గనైజేషన్ లో కంప్యూటర్ శిక్షణ ముగింపులో విద్యార్థులకు కంప్యూటర్ సర్టిఫికెట్ లు అందచేశారు.ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కంప్యూటర్ తరగతులకు ఆలేరు పరిసర ప్రాంతాల విద్యార్థులు హాజరయ్యారు.నేటి విద్య వ్యవస్థ కి కంప్యూటర్ విద్య అవసరం ఎంతో ఉందన్నారు.పోటీ పరీక్షలకు,ఉద్యోగ దరఖాస్తులకు ఆన్లైన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ఆలేరు లో గతంలో ఇచ్చిన శిక్షణ అనుభవం కి విద్యార్థులకు నమ్మకం ఉందనీ.కంప్యూటర్ శిక్షణ కోసం 9295559772 నెంబర్ కి సంప్రదించాలనీ కోరారు.

# జర్నలిస్టుల సమస్యల పై పోరాడుదాం..!!

**- జూన్ లో జరిగే ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ మహాసభను జయప్రదం చేద్దాం**

**- టిజెయు రాష్ట్ర కార్యదర్శి దశరథ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 31(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ అన్నారు. శనివారం రోజున ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ...పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం,అర్హులైన అందరికీ అందరికీ అక్రీడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.జూన్ నెలలో హైదరాబాదులో జరిగే ఐఎఫ్ డబ్ల్యూ జె జాతీయ సమావేశాల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులకు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా



అధ్యక్షులు అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కోశాధికారి భైరపాక సీరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలి



### - సంస్థాన్ నారాయణపురం మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు

సంస్థాన్ నారాయణపురం,మే31,(నిజం చెపుతాం):కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ఆరు గ్యారెంటీలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం పారదర్శకంగా జరగాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలన్నారు.రాజకీయ పార్టీల తోటి సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ కమిటీలను నియమించిన విషయం మనందరికీ తెలిసిందే.ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో అధికారులతో చర్చించి పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలని వారన్నారు.గ్రామాల్లో ఎవరైతే ఇండ్లు లేని నిరుపేదలున్నారో వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ అధికారులపై విశ్వాసం ఉందని నిజమైన అర్హులకే ఇల్లు మంజూరు అవుతుందనే నమ్మకం ఉన్నదనే విషయాన్ని వారు గుర్తు చేశారు.నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తేలేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపిక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై పోరాటానికి సైతం సిద్ధమని వారన్నారు.రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.అద్దె ఇళ్లలో,ఇల్లు లేక నిలువ నీడ లేక అవస్థలు పడుతున్న నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఎంత వరదాకైనా పోరాటనికి సిద్ధమని వారికి మా పార్టీ పరంగా అండగా ఉంటామని అన్నారు.అధికార పార్టీ నాయకులు పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వం నుంచి గ్రామానికి మరిన్ని ఇండ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలే తప్ప,గ్రామంలోని నిజమైన అర్హుల సంఖ్యను క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయొద్దనే విషయాన్ని గుర్తు చేశారు.మా పార్టీ,మీ పార్టీ అనే ఆలోచన ధోరణి లేకుండా ఇల్లు ఉన్నదా లేదా అనే విషయాన్ని గుర్తించి సర్వే నిర్వహించి ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగకుంటే ప్రభుత్వ కార్యాలయాల ముందు నిజమైన అర్హులతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా గ్రామస్తుల సమక్షంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయానికి అతికించాలన్నారు.నిజమైన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరయ్యే వరకు మీ పక్షాన తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా కల్పించారు.

# డిండి చేయూత ఆధ్వర్యములో భూషిపాక బాలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయము అందజేత

డిండి మే 31, నిజంచెపుతాం డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో ఈ 19 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడటం జరిగింది అందులో భాగంగా నేడు భూషిపాక బాలయ్య మరణించటం తో 10000 /- రూపాయలు వారి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించడం జరిగిందిపున్న దినేష్ బాదమోని శ్రీనివాస్ గౌడ్ ఎ టి కృష్ణ, జబ్బు శ్రీశైలం గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్, కొంపల్లి వేణుగోపాల్,కొత్ర మధు, ఎం డి గౌస్ కటికర్ల లింగమయ్య మునగపాటి శ్రీను చింతపల్లి నరేష్ బికుమాండ్ల రంగయ్య నూకం అంజనేయులు బోల్లే శైలెష్ పులిగిల్ల శ్రీపతి రావురమేష్ గోల్డ్ మాడిసెట్టి సత్యం పాల్గొనడము జరిగింది



# నక్షత్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన యాసాన్ని రాజవర్ధన్ రెడ్డి

మిర్యాలగూడ మే 31 (నిజం చెప్తాం) మిర్యాలగూడ పట్టణంలో నక్షత్ర మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభించిన హైదరాబాద్ నీలాద్రి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ యాసాన్ని రాజ వర్ధన్ రెడ్డి ప్రారంభించారు మిర్యాలగూడ పట్టణంలో అత్యధిక పరికరాలతో పేద ప్రజలకు తక్కువ ఖర్చు వైద్యంతో అన్ని రకాలుగా వైద్యం అందించాలని మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలో నక్షత్ర హాస్పిటల్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నక్షత్ర ఆస్పటల్ ఎం డి లేక్ రెడ్డి సైదిరెడ్డి మరియు ఏర్పుల వెంకన్న మరియు గడ్డమీద సైదులు ప్రభాకర్ రెడ్డి సైదులు నరేష్ పాల్గొన్నారు



# తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ,కళాశాల చౌటుప్పల్ ప్రిన్సిపల్ కే.సరోజమ్మ పదవీ విరమణ కార్యక్రమం

చౌటుప్పల్,మే31 (నిజం చెపుతాం): తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల చౌటుప్పల్ ప్రిన్సిపల్ కె.సరోజమ్మ పదవీ విరమణ సందర్భంగా గురుకుల పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ చింతల సాయిలు,పోలోజు మాధవాచారి గార్లు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రిన్సిపాల్ మేడం 2018 నుండి నేటి వరకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించినప్పడి నుండి విద్యార్థుల చదువు కొరకు,పాఠశాల అభివృద్ధి కోసం తమ సాయిశక్తుల కృషిచేసి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా విద్యాబోధన చేసి ప్రతి విద్యార్థి యొక్క ప్రేమానురాగాలు పొందారన్నారు.సరోజమ్మ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారుఈ




కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు స్మిత,లలిత,శ్రీలత, స్వాతి,సరిత,గీత, నాగలక్ష్మి,గాలిబ్,మెట్టు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో మొదటి స్థానం లో నిలిపారు





తుర్కపల్లి, మే 31(నిజం చెపుతాం) : ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం లో మొదటి స్థానం లో తుర్కపల్లి నిలిపారు ఎంపీడీఓ జాన్సీ లక్ష్మి భాయి అని,ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పదవి విరమణ సభను ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి రికార్డు అసిస్టెంట్ స్థాయి నుండి వివిధ హోదాల్లో పనిచేస్తూ ఎంపీడీవో స్థాయికి ఎదగడం అనతి కాలంలోనే మండల స్థాయి ప్రజల మన్ననలు పొందడం ఆమె అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 43 సంవత్సరాలుగా పనిచేసిన ఎంపీడీవోను ఆదర్శంగా తీసుకొని మిగతా ఎంపీడీవో, ఉద్యోగులు జిల్లా స్థాయిని అగ్రగామిలో నిలుపుటకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో జిల్లాలో మొదటగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మోతిలాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, సీఈవో రాఘవేంద్రరావు, రిటైర్డ్ డిప్యూటీ సీఈవో భగవాన్ రెడ్డి, పంచాయతీరాజ్ మినీ స్టేరియల్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ,టీజీవో రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ప్రసాద్, ఎంపీడీవోల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జిల్లా ఎంపీడీవోల అధ్యక్షుడు బాలరాజు రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్, బొమ్మలరామారం ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, యాదగిరిగుట్ట ఎంపీడీవో నవీన్, రాజాపేట ఎంపీడీవో నాగవేణి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు పడాల చంద్రం, రాజారాం నాయక్, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధి హామీ ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# మనసున్న మారాజు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



### - కాంగ్రెస్ పార్టీ నాయకులు,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడె రఘు

సంస్థాన్ నారాయణపురం,మే31,(నిజం చెపుతాం):మనసున్న మహారాజుకి జన్మదిన శుభాకాంక్షలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు.అలుపెరగని యోధుడు,యావత్ దేశం మునుగోడు వైపు చూసే విధంగా చేసిన మనసున్న మహారాజువి నీ యొక్క రాజీనామాతో అభివృద్ధి ఏరులై పారినాయి నీ ఆశయం గొప్పది నీ సంకల్పం గొప్పది.నీ ఆత్మ అభిమానం గొప్పది కలియుగం కోసం ముక్కోటి దేవతలు యుద్ధాలు చేసినారు.ఈ మునుగోడు నియోజకవర్గం కోసం అలుపెరగని పోరాటమే చేసినావు అందుకే ఈ గడ్డ నిన్ను హద్దుకుంది.అందుకే ఈ గడ్డమీద ఉన్న ప్రజలు నిన్నుగుండెల్లో పెట్టుకున్నారయ్య ఈ గడ్డమీద మద్యం,ఏరులై పారుతున్న గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు ప్రతి ఊర్లో ప్రతి వాడలో ప్రతి సందుల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు ఉన్నాయో గంజాయి మొక్కలని పీకి పారేసినట్టు మద్యాన్ని అరికట్టేశారు.మునుగోడు ప్రజలు మీ కుటుంబం గా భావించి ఎవరికీ ఏఆపద వచ్చిన ఆర్థికంగా కావచ్చు అండగా మీరు నిలిచారు నిలుస్తూనే ఉన్నారు నిలుస్తానే ఉంటారు.మిమ్మల్ని నమ్ముకున్న పార్టీకార్యకర్తలని తగ్గిన పదవులు ఇచ్చి మీ అడుగుజాడల్లో కంటికి రెప్పలా కాపాడుకుంటారు.రానున్న రోజుల్లో మునుగోడు నియోజవర్గం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లే విధంగా చేస్తారని ఆశిస్తూ మనసున్న మారాజు కు జన్మదిన శుభాకాంక్షలు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేస్తూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# సీఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్




తుర్కపల్లి, మే 31(నిజం చెపుతాం) :జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పూర్తిగా పరిశీలించి బహిరంగ సభకు, పార్కింగ్కు, హెలిపాడ్ కోసం స్థలాలను పరిశీలించారు. ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిసిపి అక్షాన్ష్ యాదవ్ , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీబీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్ గౌడ్, ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ, తాసిల్దార్ దేశ నాయక్, ఆర్ అండ్ బి ఈ బాల ప్రకాష్, ఎస్సై తక్యుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ ఐ లు జహంగీర్, రఘు రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేష్, నాయకులు రాజారాం నాయక్, పాల్గొన్నారు.

# దళితుల సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 31(నిజం చెపుతాం) దళిత వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని కేసారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ లు అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని కేసారం గ్రామంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. కేసారం గ్రామంలో బతుకమ్మ పండుగ సమయంలో దళితులపై వివక్ష కొనసాగుతోందని, గ్రామంలోని దళితుల ఇండ్ల పై వెళుతున్న 11కే.వి విద్యుత్ వైర్లను తొలగించాలని, గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని , గ్రామంలో వ్యవసాయానికి అదనపు ట్రాన్స్ ఫారం కావాలని గ్రామస్తులు పౌర హక్కుల దినోత్సవంలో పిర్యాదు చేశారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి తెస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరామ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి,సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి రమేష్, హెచ్ డబ్ల్యూ ఓ ఆనంద్,మాజీ వార్డు సభ్యులు కాశపాక జ్యోతి,కాశపాక మహేష్, వెంకటేశం,ఎం.ఎన్.ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఘనంగా గుండాలమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవాలు



### - హైదరాబాద్ బోనాల పండుగను తలపించే జాతర

గరిడేపల్లి మే 31 (నిజం చెపుతాం)శనివారం రోజు మండల కేంద్రమైన గరిడేపల్లిలో గుండాల మిట్టలో గల గుండాలమ్మ తల్లి దేవాలయం ప్రాంతం దివ్యభక్తి వాతావరణంలో గుండాలమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధతో నిర్వహించారు. హైదరాబాద్లో జరిగే బోనాల పండుగకు దీటుగా, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని గ్రామం అంతటా ఊరేగింపుగా వెళ్లి తల్లికి నైవేద్యం సమర్పించారు. ఉదయం నుండి ఆలయంలో జరిగిన సహస్రనామార్చన, ప్రత్యేక పూజలు, హోమాలు ఆలయ శోభను మరింత పెంచాయి. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. భక్తులు దారితీరన భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపును ఆస్వాదించారు. మంగళ వాయిద్యాలు, డప్పుల మోత, ప్రభల బండ్లు, మహిళా కోలాటాలతో పెద్ద ఎత్తున ఊరేగింపు మరింత వైభవంగా కన్నుల పండుగగా గ్రామం మంగళమయం అయింది. పండుగ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని భక్తిపూర్వకంగా తల్లి ఆశీస్సులు పొందారు. కోరికలు తీర్చే ఆరాధ్య దైవంగా భక్తుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న గుండాలమ్మ తల్లి ఉత్సవాలు బోనాల జాతర గరిడేపల్లి గ్రామానికి ప్రత్యేకతను చాటుతూ, గ్రామీణ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి. గ్రామంలోని శివాలయం, రామాలయం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు, స్వామివార్ల శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి...



హుజూర్ నగర్ మే 31 నిజం చెపుతాం న్యూస్ ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించి వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన. హుస్సేన్ డిమాండ్ చేశారుశనివారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం సీనియర్ అసిస్టెంట్ దుర్గా ప్రసాదకి వినతి పత్రం ఇచ్చి అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ వామపక్షాల పోరాటాల ఫలితంగా 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం బడ్జెట్లో కేవలం రూ, 73 వేల కోట్లు నామమాత్రం కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు ఉపాధి చట్టంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయన కార్మికులకు పని దొరికి వలసలు నిలిచాయన్నారు కానీ మోదీ కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడేలా ఉపాధి హామీ చట్టం లేకుండా కుట్ర చేస్తున్నారని దాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో కూలీలకు పని దొరకని దుస్థితి ఏర్పడిందన్నారు సంవత్సరానికి ₹200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి రూ, 600 ఇవ్వాలని మండలంలో పెండింగ్లో ఉన్న వేతన బకాయిలు చెల్లించి జాబు కార్డు లేని పేదలందరికీ నూతన కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు భార్యాభర్తలకు పనిముట్లు ఇవ్వాలని పని ప్రదేశాల్లో తాగునీరు టెంట్ మెడికల్ కిట్టు లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చెల్లించాలని చట్టంలో ఉందని గుర్తు చేశారు చట్టం వచ్చిన నాటి నుంచి పనిచేస్తున్న ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని వేతనాలను నెలనెల చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు పనిచేయని రోజులకు పరిహారం చెల్లిస్తూ మరణిస్తే రూ 20 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం .శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అన్నపునేని. మాధవరావు ఉపాధి కూలీలు పోసనబోయిన భద్రమ్మ కనుకుంట్ల. అరుణ బొమ్మ కంటి .ఉపేంద్ర సిద్ది. వెంకమ్మ సిద్ధం.రాజ్యం .నరసమ్మ భద్రమ్మ పోసనబోయిన రావనసమ్మ జానకమ్మ తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీ పై పచ్చి రొట్టె ఎరువులు జీలుగులు రైతులకు అందించబడును...



నేరేడుచర్ల మే, 31(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలం లో సబ్సిడీ మీద పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగులను శనివారం పంపిణీ చేయడం జరుగుతున్నది.పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ తో 30 కిలోల జీలుగు ధర 50% సబ్సిడీతో ధర 2100 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగినది. జీలుగు విత్తనాలు అవసరం ఉన్న రైతులందరూ రైతు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో సంప్రదించగలరు.నేరేడుచర్ల సహకార సంఘంలో రైతులకు జీలుగు విత్తనాలు అందించబడును.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి మండల వ్యవసాయ అధికారి జావిద్ ఏ.ఈ. ఓ. అవినాష్, సహకార సంఘం సీఈఓ శ్రీనివాస్,సహకార సంఘం సిబ్బంది వెంకట్ రెడ్డి,మధు, నగేష్, రైతులు రాకేష్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# దిక్కు మొక్కు లేకుండా పోయిన బీసీ డిక్లరేషన్



హుజూర్ నగర్ మే 31 నిజం చెపుతాం న్యూస్ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు వ్యాఖ్య గత శాసనసభ ఎన్నికల ప్రచార సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వల్ల ఆ డిక్లరేషన్కు దిక్కు మొక్కు లేకుండా పోయిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు శనివారం నాడు ఆయన హుజూర్నగర్లోని బీసీ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సభ్యులు సోమగాని కృష్ణ,జడ వెంకన్న,జక్కుల శ్రీను తో కలిసి మాట్లాడుతూ.... స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించాలని కులగణన చేసినప్పటికీ దానిని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్పించటంలో వైఫల్యం చెందారని, బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు 4000 కోట్లు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని, ప్రతి మండల కేంద్రంలో రైతు బజార్ల మాదిరి వృత్తి బజార్ ఏర్పాటు చేసి 50 దుకాణాలతో కూడిన సముదాయాలు నిర్మించి చేతివృత్తుల వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని కానీ అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ కాంట్రాక్టు నిర్మాణ పనుల్లోనూ, నిర్వహణ కాంట్రాక్టర్ లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారని, బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేయడంతో సహా చట్టబద్ధత హెూదా కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని, ఎంబీసీ కులాల అభివృద్ధి పర్యవేక్షణ కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికై కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని బీసీ యువతకు చిరు వ్యాపారాల నిర్వహణకు, ఉన్నత విద్య కోసం 10 లక్షల రూపాయల వరకు పూచికత్తు, వడ్డీ లేని రుణాలు ఇస్తామని ప్రకటించారని కానీ అమలకు నోచుకోలేదని ఆయన వాపోయారు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గొల్ల కురుపులకు రెండో దశ గొర్రెల పంపిణీ చేస్తామన్నారని ఈత చెట్ల పెంపకానికి ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని బీసీల అభివృద్ధికై ఏడాదికి 20 వేల కోట్లు బడ్జెట్లో కేటాయిస్తామని హామీ ఇచ్చి ఉన్నందున కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినఅన్ని హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# వైభవంగా ప్రతిష్ట మహోత్సవం..





హుజూర్ నగర్ మే 31 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామంలో అతి పురాతనమై భక్తుల కొంగుబంగారమై వెలసిల్లుతున్న సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం పునః ప్రతిష్ట కార్యక్రమాలు శని వారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఉదయం ప్రాతః కాలార్చన నాదస్వర విధ్వంసుల కచేరితో ప్రారంభమైంది. మొదట గణపతి పూజ, పుణ్యాహవాచనం, యంత్రాలకు అభిషేకం జరిగాయి. దేవాలయ అర్చకులు ముడుంబై దామోదరా చార్యులకు కంకణ ధారణ చేసి, పూర్తి బాధ్యతలు, దేవాలయం ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు జరిగేట్టుగా, నిత్య కైంకర్యాలను భక్తిశ్రద్ధలతో జరపాలని దీక్షాధారణ చేయించారు. ప్రధాన యాగ్నికులు విజయవాడకు చెందిన మురళీ కృష్ణ శర్మ వారి శిష్య బృందంతో ప్రతిష్ట మహోత్సవాలను వేదోక్తంగా ప్రారంభించడం జరిగింది. అనంతరం పంచగవ్య ప్రాసన, యాగశాల పూజ,దిష్టి పూజ మొదలైన వేదోక్త క్రతువులను భక్తిశ్రద్ధలతో జరిపించారు. ప్రతిష్ట మహోత్సవాల్లో 12 మంది దంపతులు పూజలో పాల్గొన్నారు. కంకణాలు అందరికీ కూడా ధరింపజేసి, దీక్ష వస్త్రాలను అందించారు. ఇట్టి కార్యక్రమాలను దేవాలయం ఈ. ఓ గుజ్జుల కొండారెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగాయి. ఇట్టి ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా గ్రామంలోని ఇండ్లు వివిధ రకాల రంగులతో శోభాయమానంగా, జైశ్రీరామ్ జండాలతో కళకళలాడుతూ ఉంది. ప్రధాన వీదులలో ఏర్పాటుచేసిన మైకులలో జై శ్రీరామ నినాదం మార్మ్రవుతుంది. ఇతర పట్టణాల నుండి వచ్చిన ఆడబిడ్డలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. సాయంత్రం మేళ తాళాలతో పుట్ట మట్టిని తీసుకొని వచ్చి, 9 మట్టి ముకుళ్ళలో అలంకరించి నవధాన్యాలతో పూజలు జరిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలుదేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

# పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



గరిడేపల్లి మే 31 (నిజం చెపుతాం)పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గరిడేపల్లి గ్రామంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం గురించి అవగాహన కల్పించడం జరిగింది ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. శనివారం రోజు జరిగిన ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు మరియు అదేవిధంగా పొగాకు వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా పొగాకు వలన నోటి క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బీడీ సిగరెట్ తంబాకు పాన్ గుట్కా లకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శారద రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ సూపర్వైజర్ అంజయ్య ఫార్మసిస్ట్ కృష్ణ, సెక్రటరీ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు కవిత, అంజలి, బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమాజంలో పౌర హక్కులకు భంగం కల్గించొద్దు




హుజూర్ నగర్ మే 31 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మల్లన్న నగర్ లో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదర భావంతో మెలగాలని సూచించారు. సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయాని తెలిపారుసమాజంలో జరుగుతున్న కులవివక్షతను నిర్మూలించాలని ప్రతీ ఒక్కరి పట్ల సోదర బావం కలిగి ఉండాలని ముఖ్యంగా యువత సమాజ శ్రేయస్సు కోసం సమాజం కోసం నిబద్ధత బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి మహమ్మద్ షరీఫ్, మున్సిపల్ అధికారులు ఎమ్.అశోక్, షేక్ జానిపాషా, ఏఎస్ఐ కంబాల బలరామి రెడ్డి, మాజీ కౌన్సిలర్ జక్కుల శంభయ్య, కోడి ఉపేందర్ యాదవ్, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష




ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం ప్రమాదాన్ని అరికడదాం కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నిర్వహించిన రహదారి ప్రమాదాల నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శనివారం కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్ టాక్సీ స్టాండ్ నందు ట్రాఫిక్ నియమ నిబంధనల ఆంక్షలు అంశాల గురించి ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ వాహనదారులు రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. వాహనాల రద్దీ దృష్ట్యా రోజు రోజుకు పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా జరిమానా తప్పదన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి. బైకులకు సైలెన్సర్లు తీసేసి నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే చట్టరీత్య చర్యలు తీసుకొని జరిమానతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష. ప్రతి ఒక్క వాహనదారునికి ఆర్సీ డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వారి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కోట వెంకన్న మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు



గరిడేపల్లి మే 31 (నిజం చెపుతాం) కమ్యూనిస్టు నాయకులు, కామ్రేడ్ కోట వెంకన్న మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య అన్నారు. శనివారం రోజు ప్రమాద శాత్తు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో మరణించిన కామ్రేడ్ కోట వెంకన్న భౌతిక దేహాన్ని సందర్శించి ఎర్రజెండా ను అవతనం చేసి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం లో పని చేసిన అనంతు నారాయణ వారసుడిగా పార్టీ లో పనిచేస్తూ అన్ని విధాలుగా తోడ్పాటు అందించినారని ఆయన అన్నారు. వారి మృతి పార్టీ కి తీరని లోటు అని వారి ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, సిపిఐ గ్రామ కార్యదర్శి పోకల ఆంజనేయులు, పంగా గోవిందు, షేక్ పీర్ సాబ్,పోకల నరసింహారావు, షేక్ నబి సాబ్ నందిపాటి చిన్న కాశయ్య, పసుపులేటి లక్ష్మయ్య, బండారు నాగయ్య, దాసరి లక్ష్మయ్య, దాసరి శీను, ఆకుల శ్రీను,ఈదా సైదులు, చిక్కుల్ల శంకర్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, మెండే లింగరాజు, ముల్లకోటయ్య, ముళ్ళ వెంకన్న, మెండే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ట...

## - మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



అనంతగిరి, మే 31( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో నూతన కోదండ రామాలయం నందు శ్రీ మహాగణపతి, శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ, ఆంజనేయ, శ్రీ బాలాజీ, శిఖర ద్వారపాలక శ్రీ దసాంజనేయ కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్ట స్వాముల వారి విగ్రహ ప్రతిస్టాపన ఉత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, బోజ్జగూడెం తండా గ్రామం అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సివిల్స్ రైడ్స్ పై అమరవరంలో అవగాహన సదస్సు

హుజూర్నగర్ 31 మే నిజం చెపుతాం న్యూస్ ఈరోజు అమరవరంలోజరిగిన సివిల్స్ రైడ్స్ పై సదస్సులో సీనియర్ అసిస్టెంట్ మట్టయ్య మాట్లాడుతూ గ్రామంలో మీపై అగ్ర కులాల వారు ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా లేక అంత మంచినే ఉ ఒటున్నారా ఏమైనా ఇబ్బందులు పెడితే మా దృష్టికి తీయగలరు మేము మాట్లాడి సమస్యలు తీర్చగలము అన్నారు గ్రామ ప్రజలు మాత్రం గ్రామంలో మాకు ఎటువంటి ఇబ్బంది లేదు కాకపోతే దేవాలయ భూములు మాలాంటి పేదవారు కూడా కౌలుకిస్తే చేసుకొని కనీసం తినటానికేనా ఒడ్లు పండించుకుంటాం కానీ దేవాలయ అర్చకులు మాకు కాకుండా అగ్రకులాల వారికి కౌలుకి ఇస్తున్నారు ప్రభుత్వ వారు దేవాలయ యజమానితో మాట్లాడి మాలాంటి పేదవారి కి కూడా కౌలుకు ఇచ్చే విధంగా చూడవలసిందిగా కోరినారు అంతే తప్ప మా ఊర్లో పేదా గొప్ప తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి ఉంటున్నాము అని అన్నారు



ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ ఆర్ ఐ శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేసినారు

# పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్

గరిడేపల్లి మే 31 (నిజం చెపుతాం)తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి ఆదిలాబాద్ జిల్లా లోని దాస్నాపూర్, పెద్దపల్లి జిల్లా రామగిరి ఖిల్లా, నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్, సూర్యాపేట జిల్లా గడ్డిపల్లి లోని హార్టికల్చర్ పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశాలకు శుక్రవారం నోటిఫికేషన్ జారీ అయింది. శనివారం ఉదయం పది గంటల నుంచి వచ్చే నెల 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ భగవాన్ సూచించారు. అంగ్ల మాధ్యమంలో నిర్వహించే ఈ కోర్సులో 60 శాతం గ్రామీణ, 40 శాతం పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సీట్లు కేటాయించామన్నారు. విద్యార్హతలు, ఫీజు, ఇతర వివరాల కోసం తమ వెబ్సైట్ (%ఙఙ.ంఁశ్రీస్త్రప్ట్రబ.ఖఎ.ఱఅ%)ను సందర్శించాలని వర్సిటీ సూచించింది. దరఖాస్తు చివరి తేదీ 26-





06-2025 అడ్మిషన్ల కొరకు ఈ కాలేజీ సిబ్బంది పోన్ నంబర్స్ కు సంప్రదించగలరు 9603268682, 91215 57037, 93981 66973, 70751 20145 లేదా యూనివర్సిటీ వెబ్సైట్ ను (%ఙఙ.ంఁశ్రీస్త్రప్ట్రబ.ఖఎ.ఱఅ%) సందర్శించగలరు.

# భారీగా అక్రమ ఇసుక దందా...

**- రామాపురం బైపాస్ రోడ్డులో ఇసుక ట్రాక్టర్ బోల్తా.**
**- మితిమీరిన వేగంతో ట్రాక్టర్లు ప్రమాదానికిగురిఅవుతున్నాయి.**
**- ప్రభుత్వ అధికారులు పోలీసు యంత్రాంగం స్పందించి**
**- ఇసుక అక్రమ రవాణా ను నియంత్రించాలి.**

నేరేడుచర్ల మే 31 నిజం చెపు తాం న్యూస్ :నేరేడుచర్ల మండలంలో భారీగా అక్రమ ఇసుక దందా మండలంలోని దాచారం గ్రామం నుంచి నేరేడుచర్ల పట్టణానికి ఇసుక అక్రమ రవాణా చేస్తూ వేగంతో ట్రాక్టర్లు నడుపుతు ప్రమాదానికి గురి అవుతున్నాయి ఈ ట్రాక్టర్లకు లైసెన్సులు ఉండవు డ్రైవర్లకు లైసెన్స్ ఉ ండవు కానీ భారీ ప్రమాదాలకు గురి అవుతున్నాయి ఈ అక్రమ ఇసుక దందా ట్రాక్టర్లు రాత్రి 9 గంటల నుంచి, తెల్లవారుజామున 4, 5 గంటల వరకు రామాపురం బైపాస్ రోడ్డు వెంట అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటాయి శనివారం ఉదయం దాచారానికి చెందిన ఒక ట్రాక్టర్ బోల్తా పడినది,ఎప్పుడు ఎవరు మీదకు ప్రమాదం జరుగుతుందని స్థానికులు భయపడుతున్నారు నేరేడుచర్ల



పట్టణ స్థానికులు ఉదయం పూట తాసిల్దార్ ఆఫీస్ బైపాస్ రోడ్ లో వాకింగ్ చేస్తుండగా వారి పక్కనుంచి వెళ్లి ట్రాక్టర్ బోల్తా పడటం జరిగింది వాకింగ్ చేసేస్థానికులు ప్రమాదం నుంచి తప్పుకున్నారు ఇకనైనా అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్లను నియంత్రించాలని కొంతమంది స్థానికులు తెలపడం జరిగింది నేరేడుచర్ల మండలం దాచారం నుంచి పట్టణానికి తీసుకువచ్చి ఒక ట్రిప్పు ఇసుక 5000 రూపాయలను నుంచి 6,500 రూపాయల వరకు నేరేడుచర్ల పట్టణానికి ఇసుక తోలుతున్నారు ఈ కార్యక్రమంలో రామాపురం యూత్ సభ్యులు వాకింగ్ చేసే స్థానికులు తెలపడం జరిగింది.

# నేరేడుచర్ల పట్టణంలో విద్యుత్ అంతరాయం

**- పట్టణంలో ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులు ఉ ండటం వలన**
**- పట్టణంలోని విద్యుత్ వినియోదారులు సహకరించగలరు.**
**- మండల విద్యుత్ అధికారి పందిరి శ్రీనివాస్.**

నేరేడుచర్ల మే, 31/ నిజం చెపుతాం న్యూస్ :ఆదివారం 01-06-2025 న "33/11 "కేవీ దిర్శించర్ల సబ్ స్టేషన్ పరిధిలో "11"కేవీ నేరేడుచర్ల టౌన్-1 ఫీడర్ కింద నేరేడుచర్ల పట్టణం లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కి వచ్చే "11"కేవీ లైన్ లో మరమ్మతు పనులు జరుగుతున్నందున రామాపురం రోడ్,మున్సిపల్ ఆఫీస్ రోడ్ అండ్ లైబ్రరీ బజార్, పోస్ట్ ఆఫీస్ రోడ్,హుజూర్నగర్ రోడ్ లలో ఉదయం 09-00గంటల నుండి మధ్యాహ్నం 12-00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున విద్యుత్ గృహ, వ్యాపార వినియోగదారులు సహకరించవలసిందిగా మండల విద్యుత్ అధికారి పందిరి శ్రీనివాస్ సమావేశంలో తెలిపారు.

# ఘనంగా అహల్య బాయి హొల్కర్ జయంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు మే 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అహల్యాబాయ్ హొల్కర్ 300 వ జయంతి సందర్భంగా బిజెపి పినపాక నియోజకవర్గం ఉత్సవ కమిటీ కన్వీనర్ బోగే చందర్ రావు ఆధ్వర్యంలో మణుగూరు పద్మశాలి భవన్ లో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి ప్రముఖులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులుమాట్లాడుతూ.లోక్ మాత అహల్య బాయ్ హొల్కర్ ఇండోర్ కేంద్రంగా పరిపాలన సాగించారు.రాణి అహల్య బాయ్ దేశం లోని అనేక దేవాలయాలని పునరుద్ధరణ చేసినది కాశి మధుర అయోధ్య రామేశ్వరం పూరి ఇలా ఉత్తర భారతం నుండి దక్షిణ భారతం వరకు ఆలయాలు పునరుద్ధరణ అదే విధంగా మహిళ సాధికారత కోసం విశేషంగా కృషి చేసారు. మహేశ్వరం పేరు మీద చేనేత చీరలు తయారు చేయించి మహేశ్వరం చీరలని ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ కలిగేలాగ చేసి మన చేనేత మహిళ కార్మికుల కి ఉపాధి చూపెట్టిన ఘనత అహల్య బాయ్ ది అని అన్నారు. సామజిక సేవలో పర్యావరణ పరిరక్షణ కోసం 300 సంవత్సరం ల క్రితమే కృషి చేసిన మహోన్నత వ్యక్తి రాణి అహల్య బాయ్ అంతే కాదు వారణాసి కేంద్రం గా బ్రహ్మ పురి స్థాపించి అనేక మంది విద్యార్థులకి విద్య ని అందించిన చరిత్ర రాణి అహల్య బాయ్ ది అని అన్నారు. హల్య కామదేను అనే పుస్తకం రచించి రాజధర్మం పరిపాలన సూత్రాలు నైతిక విలువలు ప్రపంచం కి అందించిన మహనీయురాలు రాణి అహల్య బాయ్ తమ రాజ్యం



లోనే కాకుండా ఇతర రాజ్యాల సంక్షేమం కోసం కూడా తమ నిధులు వెచ్చించిన గొప్ప పరిపాలన మూర్తి అటువంటి మహనీయురాలు అహల్య బాయ్ 300 వ జయంతి సందర్భంగా సమాజం లోని ప్రముఖులని సన్మానం చేసి అహల్య బాయ్ చరిత్ర ని తెలియచేయటం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మణుగూరు మండల అధ్యక్షులు పట్టా బిక్షపతి ,పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మీసాల దుర్గారావు, కుంజా రామకృష్ణ, ఎ ఎం రాజు వై రామచంద్రయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, మహేశ్వర రమేష్, కుర్రి నరసింహారావు, మెరుగు రవీంద్రనాథ్, అనిల్ కుమార్, సిరిపురం కోటేశ్వరరావు, వెంకన్న ,కొరివి బసవయ్య, బొమ్మ రామకోటయ్య, పెండమ హేమాద్రి శంకరయ్య, కోట రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యల వినతి పత్రం అందజేత

**- స్పందించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**
**- తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని లో ఆదివాసి ట్రైనింగ్ మీటింగ్లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2000 మంది విద్యుత్తు మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యల గురించి వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అందుకు ఉప ముఖ్యమంత్రి స్పందించి మీ సమస్యను కచ్చితంగా పరిష్కారం చేస్తాను. అని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో



భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ (హెచ్-101) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వర్లు,యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎడెల్లి వీరేశ్ పాల్గొన్నారు.

# ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో సూపర్ స్టార్ కృష్ణ జన్మదిన వేడుకలు

**- సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు ఆధ్వర్యంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు మే 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమానుల ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణ ఎనభై రెండవ పుట్టినరోజు వేడుకలు అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం లో వృద్ధుల సమక్షంలో శనివారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

**- నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు**

పాలేరు, మే 31( నిజం చెపుతాం న్యూస్) నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు లో ప్రజా ప్రభుత్వం లో అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఇటీవల రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో లబ్ధిదారులకు అందించారు. లబ్ధిదారుడి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు భూమి పూజ చేశారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞత తెలియజేశారు. ఈసందర్భంగా వెన్నెపూసల సీతారాములు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వం లో నెరవేరిందన్నారు. వీలైనంత త్వరగా ఇందిరమ్మ ఇళ్ళు



మంజూరైన వారు పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు, వల్లాల రాధాకృష్ణ, ఎండీఓ ఎర్రయ్య, పంచాయతీ సెక్రటరీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు





పాలేరు, మే 31 ( నిజం చెపుతాం న్యూస్)కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మంత్రి ఆదేశాలనుసారం కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సూచనతో మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి సుస్మిత, ఇందిరమ్మ ఇళ్ల హౌ సింగ్ ఏఈ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ ఎం సి డైరెక్టర్ తిప్పని సరోజన, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క ఇంద్రసేనారెడ్డి, గ్రామ అధ్యక్షులు షేక్ హుస్సేన్, చాట్ల పరు శురాం, కందునూరు ఏడుకొండలు, పెద్ద వీటి శ్రీనివాస్ రెడ్డి, వాసంశెట్టి మోహన్ రావు, కుంచాల గోవర్ధన్, సిరం శెట్టి శ్రీనివాస్, సంధ్ర ఉపేందర్, సంధ్ర పుల్లయ్య, కందునూరి లక్ష్మీనారాయణ, ఈర్ల నరేష్, లక్ష్మారెడ్డి, కందునూరి మల్లేష్ రావు, దాసరి రాములు, శంకర్, కొండల్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానులు, లబ్ధిదారులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

పాలేరు, మే 31( నిజం చెపుతాం న్యూస్ ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి సిఫారసు మేరకు వచ్చిన 15,000/- రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును తెరగొర్ల సీతకు న్యూ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్, మరియు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉ న్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు



అందిస్తున్నారన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైసయ్య, ఖాసిం బాబు, సయ్యద్ రఫీ, మార్తి వీరయ్య, కొట్టే శ్రీను, పూజల యాదగిరి, ఎర్రగడ్డ బాబు, రాములు, బట్టు బసవయ్య, ప్రశాంత్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకు తిరపయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన

**- ముదిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

పాలేరు, మే 31 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామ సహాయం రఘురామ రెడ్డి సిఫారసు మేరకు విడుదలైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ముదిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా ముదిగొండ గ్రామానికి చెందిన ఇరుకు తిరపయ్య కు రూ. 15, 000/- రూపాయల చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు మందారపు శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ తాళ్ల శ్రీను, ఐ ఎన్ టి యు సి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టకూరు ఉమారావు, మాదాల యుగంధర్ ( అలియాస్ లడ్డ) ముదిగొండ కాంగ్రెస్



యువ నాయకుడు తాళ్ల రాము, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పాల్గొన్నారు.

# పొగాకు వాడకాన్ని నిషేధిద్దాం..





**- మణుగూరు జడ్జ్ కె సూరి రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు మే 31 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రపంచ నో టొబాకో దినోత్సవ సందర్భంగా ఈరోజు నుంచి ప్రతి ఒక్కరం పొగాకు వాడకాన్ని నిషేధిద్దామని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంపాటి సూరి రెడ్డి అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని డీవీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వరల్డ్ నో టుబాకో దినోత్సవ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పొగాకు వాడకాన్ని వదిలేస్తేనే ప్రాణాలను కాపాడుకుంటామని పేర్కొన్నారు. సిగరెట్ బీడీ చుట్ట కైని అనే వివిధ రూపాల్లో పొగాకును వినియోగిస్తూ ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు అన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ బారిన పడి మృతి చెందే వారి సంఖ్య రోజుకు పెరుగుతుండడం ఆందోళనకరమైన విషయం అన్నారు. ధూమపానం వలన అది రాగే వ్యక్తితో పాటు పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కూడా పాడు చేస్తుందన్నారు. అలాగే ఖైని, గుట్కా తిని ఎక్కడ పడితే అక్కడ ఉమ్మి వేయడం వలన బ్యాక్టీరియా చేరి పరిసర ప్రాంతాలను అపరిశుభ్రం చేయడమే కాక పలు రోగాలను తెచ్చిపెడుతోందన్నారు. వీటితోపాటు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులతో పాటు పలురు బానిసలు అవుతున్నారని వీటిని గమనించిన ప్రతి ఒక్కరు వెంటనే 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఆటో, ట్రాక్టర్ డ్రైవర్ల చే పొగాకు వినియోగాన్ని నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, న్యాయవాదులు కె విజయ్, పోషం భాస్కరరావు, ప్రభు, కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

ఇచ్చోడ మే 31(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఇచ్చోడ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కిష్టన మాట్లాడుతూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇచ్చోడ లో మూడు రోజుల పాటు నిర్వహిస్తూ ఎన్రోల్మెంట్ ప్రచారజాతలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు పంపిణీ...

తలమడుగు మే 30( నిజం చెపుతాం ప్రతినిధి): ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చెపట్టిన రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను శనివారం తలమడుగు లో ఎంపీడీఓ ఆధ్వర్యంలో లో రూయ్యడి గ్రామం లో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రభాకర్ లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలసి పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు గజానాన్ రాములు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు నిట్టడి అశోక్ ఉడుగు రాకేష్ ప్రకాష్ రావ్ ఇందురెడ్డి కాంత్ రెడ్డి కారోబార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో కంటిచూపు అవగాహన సదస్సు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 31 (నిజం చెప్పుతాం)ఎల్. వి .ప్రసాద్. ఐ ఇన్స్టిట్యూట్ ముథోల్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేస్తున్నారు . కంటి సమస్యతో బాధపడుతున్న వారికోసం ప్రతి వార్డులో ప్రతి ఇంటికి తిరిగి ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ బృందం సర్వే చేసి కంటి పరీక్షలు చేసి మీకు తీసుకువెళ్లి ఉచితంగా చికిత్స చేయడం జరుగుతుంది.కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఫ్రీగా ఆపరేషన్ చేస్తున్నారు. కావున ప్రతి ఇంటికి సర్వే కోసం వచ్చిన బృందానికి సపోర్ట్ చేసి మీ యొక్క అమూల్యమైన కంటి ని కాపాడుకోవాలని ముస్లిం సంఘం అధ్యక్షుడు షేక్ ముజాహిద్ తెలిపారు.ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యన్న మాట్లాడుతూ..మా బృందం ప్రతి ఇంటికి వెళ్లి వాళ్ళ పేర్లు నమోదు చేసుకొని వాళ్ళ కంటి పరీక్షలు చేసి వాళ్లకు మా ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అవసరమైన వారికి కండ్ల అద్దాలు ,ఇన్ఫెక్షన్ అయిన వాళ్లకి మందులు, ఆపరేషన్ అవసరమైన వారికి ఆపరేషన్ చేసి సేవలు అందిస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని నిర్మల్ జిల్లా వాసులు




సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మా బృందానికి ప్రతి వార్డు నాయకులు సామాజిక సేవకులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఏక్తా సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ ప్రోగ్రాం మేనేజర్ సాయి అన్న , కాంగ్రెస్ పార్టీ నాయకులు,సాయి,నవీద్,కలం గుణం జిల్లా సెక్రెటరీ షాదుల్లా,అర్షద్,ముస్లిం ఏక్తా సంఘం ప్రధాన కార్యదర్శి అల్మాస్ ,ఫాజిల్ హస్మి, వివిధ పార్టీ నాయకులు సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడటం సరికాదు...

**- బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసేమ్మ రాజు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మతిభ్రమించి బీజేఎల్పీ నేత నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసేమ్మ రాజు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజ్ఞులైన నిర్మల్ నియోజకవర్గ ప్రజలు సరైన తీర్పునిచ్చి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి రిటైర్మెంట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో మంత్రిగా పనిచేసి ప్రజల సొమ్మును బంధువులు, అనుచరులు దోచుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రిగా మిగిలిపోయాక కమిషన్లు రాకపోవడంతో ఇష్టారీతిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవతో వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యాయని గుర్తు చేశారు. గతంలో ఆయన హయాంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాలు, తరుగు పేరుతో దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో 99 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయకపోతే కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎమ్మెల్యే గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీకి వెళ్లిన మాజీ మంత్రి ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్మల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. గత వర్షాకాలంలో పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ నీట మునిగితే సాకేర గ్రామ సమీపంలో స్వర్ణా నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ ఎత్తును తగ్గించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారని గుర్తు చేశారు.



అధికారులు ఇటీవల చెక్ డ్యామ్ ఎత్తును తగ్గించారని అన్నారు. దీనిపై ఎలా న్యాయపోరాటం చేస్తారో చెప్పాలని సవాల్ విసిరారు. పాక్పట్ల గ్రామ శివారులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కమిషన్లు తీసుకుని తక్కువ ధరకు ప్రభుత్వ భూములు అప్పగించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మాజీ మంత్రి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని మహేశ్వర్ రెడ్డిపై అవాకులు చివాకులు పేలిస్తే బీజేపీ నాయకులు చూస్తూ ఉండరని రాబోవు రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు అలివేలు మంగ, రాచకొండ సాగర్, ఒడిసెల అర్జున్, ముత్యం రెడ్డి,చంద్రకాంత్, పొన్నం నారాయణ గౌడ్, జమాల్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి, బిట్లింగ్ నవీన్, సత్య నారాయణ,సాయి,మండల అధ్యక్షులు మార గంగారెడ్డి , వెంకట్ రెడ్డి, నాయకులు సుంకరి రాజేష్, గిల్లి విజయ్, జుట్టు దినేష్, ఈర్ల విజయ్, శ్రావణ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో మోటర్ సైకిల్ దొంగల ముఠా అరెస్ట్..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 31(నిజం చెపుతాం)గత కొన్ని రోజుల నుండి నిర్మల్ మరియు నిజామాబాద్ జిల్లా లో వివిద చోట్ల మోటర్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ గారి ఆదేశాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక టీం 30.05.2025 రోజున సాయత్రం ఈడెన్ గార్డెన్ వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా, ముగ్గురు వ్యక్తులు మూడు మోటార్ సైకిల్ ల మీద వై ఎస్ ఆర్ కాలనీ నుండి నిర్మల్ వస్తుండగా, పోలీస్ వారిని చూసి పారిపోవునకు ప్రయత్న చేయటం జరిగింది. అది గమనించిన నిర్మల్ గ్రామీణ ఎస్ఐ లింబాద్రి వారిని వెంబడించి, వారిని పట్టుకొని విచారించగ వారి పేర్లు మొదటి వ్యక్తి తన పేరు మోషిన్ ఖాన్ నివాసం:వై ఎస్ ఆర్ కాలనీ, నిర్మల్ అని, మిగితా ఇద్దరు తమ పేర్లు ఆవిజ్ చావుస్ నివాసం పురాణ బజార్, మహమ్మద్ సోఫియానుద్దీన్ నివాసము బుద్వార్పేట్ అని చెప్పినారు. అనుమానం తో వారిని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి విచారించగా గత కొన్ని రోజుల నుండి నిర్మల్ మరియు నిజామాబాద్ వివిద చోట్ల మోటార్ సైకిల్ దొంగతనాలు చేసినాము అని చెప్పి తమ నేరాన్ని ఒప్పుకున్నారు వారి వద్ద నుండి చోరీ సొత్తు పల్సర్ 125 సిసి బి. నెంబర్ టీఎస్ 17 జి1107, పల్సర్ మోటార్ సైకిల్ బి. నెంబర్ టీఎస్13 జి టిఆర్ 5709 హీరో హోండా స్ప్లెండర్ సైకిల్ బండి




నెంబర్ ఏపీ 28 బిబి 5094హోండా షైన్ బి నంబర్. ఎమ్ హెచ్ 26 బి కె 0259రెడ్మీ నోట్ 13 ప్రో 5జి మొబైల్స్ వారి వద్ద నుండి స్వాదీనం చేసుకొని రిమాండ్ పంపనైనది. నిందితులను పట్టుకోవడంలో మరియు విచారణలో చాకచక్యంగా వ్యవహరించిన మున్నూరు కృష్ణ ఇన్స్పెక్టర్,లింబాద్రి ఎస్ఐ, శ్రీకాంత్ ఎస్ఐ మరియు సి సి ఎస్ కానిస్టేబుల్ లను నిర్మల్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి తెలిసిన వెంటనే పోలీసులకు 100 డేల్ ద్వారా సమాచారం అందించాలని నిర్మల్ పోలీసులు తెలిపారు

# బలరాం జాదవ్ ను ఆహ్వానిస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ మే 31(నిజం చెపుతాం న్యూస్) నేరడిగొండ మండలం తర్నం(కె) గ్రామంలో జూన్ 3న చేపట్టినున్నా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహవిష్కరణ కు రావాలని లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ను తర్న%శీ% గ్రామస్తులు కోరారు. శుక్రవారం ఆయనను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో గ్రామ అభివృద్ధి, విద్య పురోగతి దోహద పడే లక్ష్యంలో విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.



# పచ్చని చెట్ల మధ్య ప్రశాంతత !

జన్నారం, మే 31, (నిజం చెపుతాం న్యూస్): ఉదయం పూట పచ్చని చెట్లు పక్షుల రాగాల మధ్య ప్రశాంతత లభిస్తుందని లక్షెట్టిపేట కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొట్టే అజయ్ అన్నారు. ఈరోజు ఉదయం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ అభయారణ్యం లోని ఇంధన్ పల్లి అటవీ రేంజ్ పరిధిలో గల మైసమ్మ కుంట , గనిశెట్టికుంట , భర్తన్ పెట్ వాచ్ టవర్ , తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎఫ్ ఆర్ ఓ కారం శ్రీనివాస్ ఆయనకు అడవి , వన్యప్రాణుల సంరక్షణ లాంటి వాటి కోసం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఉన్నారు.




# నర్సరీల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి...

ఇచ్చోడ మే 31,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలం కేంద్రంలో అన్ని గ్రామాలలోని నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ తో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లడుతూ గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రతి నర్సరీలో 1000 వరకు మొక్కలు పెంచాలని చర్చించారు.ఖర్జూర, బొప్పాయి, మునగ, కరివేపాకు లాంటి మొక్కలను పెంచాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నీళ్లు పోస్తూ ఏపుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# మాజీ సర్పంచ్ కుటుంబనికి పరామర్శ

తలమడుగు మే 30( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఇటీవల కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ జయశ్రీ భర్త చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్  డిసిసిబి చైర్మన్ అడ్డి బోజరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఈ కుటుంబానికి అన్ని రకాల అండగా ఉంటామని తెలిపారు వీరితోపాటు మాజీ జెడ్పిటిసి  గోక గణేష్ రెడ్డి, మాజీ ఎంపీటీ కళ్యాణ%శీ% లక్ష్మి రాజేశ్వర్, బోథ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతు రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్, మైనార్టీ నాయకులు సద్దాం, రామ్ రెడ్డి, రావుల నారాయణ తదితరులు



# పశ్చిమ మండల రవాణా శాఖ ఆర్టిఏగా గంధం లక్ష్మి

గండిపేట్, మే 31 (నిజం చెపుతాం): పశ్చిమ మండల రవాణా శాఖ ఆర్టిఏ గా శనివారం గంధం లక్ష్మి నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ మండల కార్యాలయంలో వినియోగదారులు నేరుగా సంప్రదిస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు అన్నారు. రవాణా శాఖకు చెందిన పనులను వినియోగదారులు, దళారులను నమ్మకుండా టోలిచౌకి తమ కార్యాలయంలో పనులు చేయించుకోవచ్చని పేర్కొన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రవాణా శాఖ ఇన్స్పెక్టర్లు జి. రవికుమార్, వెంకట్ సురేష్, సి. శ్రీనివాసరావు,



ఎస్. శ్రీనివాసరావు తోపాటు సిబ్బంది వారిని సన్మానించిన వారిలో ఉన్నారు.

# జోరుగా అక్రమ ఇసుక రవాణా...

మాడ్గుల మే 31 ( నిజం చెపుతాం ):మాడ్గుల మండలంలోని నల్లచెరువు,గిరికొత్తపల్లి గ్రామాలలో పగలు రాత్రి తేడా లేకుండా జోరుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నల్లచెరువు గ్రామంలో గత కొన్ని నెలలుగా చెరువులో నుండి విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా



చేసి లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా సంబంధిత అధికారులు చొరవ చూపి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గిరికొత్తపల్లి నల్లచెరువు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. విషయంపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో ఆ గ్రామాల ప్రజలు వేచి చూడాల్సిందే.

# వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సాయిబాబా

శేరిలింగంపల్లి, మే 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి  కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ మరియు రిటైర్డ్ అల్విన్ సెక్రటరీ కీర్తి శేషులు కొమిరిశెట్టి మాణిక్ రావు  తృతీయ వర్ధంతి సందర్భంగా  ఖాజాగూడ గ్రామంలో బిఆరెస్ పార్టీ మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# ఇందిరమ్మ ఇల్ల  ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

జడ్చర్ల మే 31,  ( నిజం చెపుతాం ) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్యం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని గౌరవ  ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి  ఆదేశాలతో ఈ రోజు 16వ వార్డ్ లో ప్రొసీడి%శీ%గ్ పత్రాలను  కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ఇచ్చిన మున్సిపల్ , హౌసింగ్ ఏఇ ఖాజా మైనోద్దీన్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు  అర్షద్ సిరాజ్ నసీర్ పవన్ సీనియర్ కాంగ్రెస్ నెతలుకౌన్సిలర్ మీనాజ్  మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఖాజా  సునీల్ సంఖల  మోహి గరూ ఆయస్ వార్డ్ ఆఫీసర్ మల్లికార్జున, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాలనీ వాసులు ఈ కార్యక్రమం లోపాల్గొన్నారు



# నకిలీ విత్తనాల కేంద్రంగా గోప్లాపూర్

**- 20 ఎకరాలలో ప్రారంభమై 100 ఎకరాలు!**
**- అమాయక రైతులను మభ్యపెట్టి, భయపెట్టి భూముల కొనుగోలు!**
**- భూధాన్ భూములకు సైతం ఎసరు!**
**- ఆర్థిక బలం ఉంటే ఏదైనా చేయవచ్చు అంటున్న సామాన్యులు!**

జడ్చర్ల మే 31 (నిజం చెపుతాం) జడ్చర్ల మండలంలోని గోప్లాపూర్ గ్రామం నకిలీ విత్తనాల కేంద్రంగా మారుతుందన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని భూత్పూర్ వద్ద ఉన్న విత్తన కంపెనీలలో కొన్ని రైతుల విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. ఈ క్రమంలోనే రెండు కంపెనీలు గోప్లాపూర్, గంగాపూర్ శివారు కేంద్రంగా మార్చుకున్నాయి. ఒక కంపెనీ మొదట 20 ఎకరాలలో ప్రారంభించి నేడు 100 ఎకరాలకు మించి విస్తరించింది. రెండవ కంపెనీ 7, 8 ఎకరాలలో ప్రారంభమై కొద్ది కాలంలోనే 25 ఎకరాలకు విస్తరించింది. రెండు కంపెనీలు ప్రారంభం



కావడంతో ఈ ప్రాంతంలో నకిలీ విత్తనాల జోరు పెరిగింది అన్న విమర్శలు పెరిగాయి. గత ఏడాది, ఈ ఏడాది ఆ గ్రామంలో నకిలీ విత్తనాలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయి. అందుకని గోప్లాపూర్ గ్రామం నకిలీ విత్తనాల కేంద్రంగా మారనుందా అన్న అనుమానాలు రైతులు వస్తున్నాయి. రైతుల అవసరాన్ని సొమ్ము చేసుకునేందుకు సదరు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వినవస్తున్నాయి.

# కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

మిడ్జిల్ మే 31, (నిజం చెపుతాం) మండలంలోని కంచన్ పల్లి గ్రామంలో నిర్వహించిన కోట మైసమ్మ విగ్రహా ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల శాసనసభ్యులు లిజనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు



# గోల్కొండ బోనాలకు రాష్ట్ర మంత్రులను ఆహ్వానించిన శ్రీ జగదాంబ మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు





గండిపేట్, మే 31 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ కోటలో  జరుగనున్న శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) ఆలయ బోనాల పండగకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట రెడ్డి లతో పాటు కార్వాన్ డీసీ శశి రేఖలను ఆలయ కమిటీ చైర్మన్ చంటి బాబు ఆహ్వానించారు. శనివారం ఆలయ కమిటీ చైర్మన్ చంటి బాబు, కమిటీ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు పసుపునూరి శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, సంతోష్ గౌడ్, ఉస్మాన్ లతో పాటు వారి కార్యాలయానికి వెళ్లి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి, ఈనెల 26న జరిగే బోనాల ఉత్సవాల కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా జరిగే బోనాల పండుగకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ బోనాల ఉత్సవాల కోసం భారీ పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బోనాలు ఉత్సవాల కోసం వచ్చే భక్తులందరూ సహకరించాలని వారు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**- ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి..**

మాడ్గుల మే 31(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరవతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు అమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి శంకుస్థాపన చేసినట్టు గ్రామ కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల మేరకు అధికారుల సూచనలు పాటిస్తూ సకాలంలో ఇండ్లు నిర్మించుకొని బిల్లులు  పొందాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో బట్టు కృష్ణారెడ్డి,కొత్త మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సత్కారం

జడ్చర్ల మే 31 (నిజంచెపుతాం ) జడ్చర్ల మినీ స్టేడియం లో డీసీఎంఎస్ చైర్మన్  పట్ల ప్రభాకర్ రెడ్డి  ఆధ్వర్యంలో  ఇటీవల సబ్ - జూనియర్ 8 ఇయర్స్ 10 ఇయర్స్ 12 ఇయర్స్  ఏజ్ గ్రూపులో లో స్టేట్ అథ్లెటిక్స్ మీట్ కి సెలెక్ట్ అయిన చిన్నపిల్లలకు శాలువాతో సన్మానించటం జరిగింది అలాగే ముగ్గురు పిల్లలకు షూ స్పాన్సర్ మరియు వాలీబాల్ నెట్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ హైదరాబాద్ సికింద్రాబాద్ జిమా  నా గ్రౌండ్ తేదీ 1-6-2025 రోజు  ఈ చిన్నారులు పాల్గొనబోతున్నారు ఈ కార్యక్రమంలో తార్నాక వెంకటన్న కరాటే శ్రీను చర్లపల్లి మాజీ సర్పంచ్ మేస్త్రి వెంకటయ్య కోచ్ శ్రీనివాస్ కింగ్ ఖాజా వై జయరాజ్ ఆనంద్ టైలర్ శ్రీను అన్న తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం

**- డిసిసి ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్..**

మాడ్గుల మే 31 ( నిజం చెపుతాం ) కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు సముచితస్థానం దక్కుతుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ త్వరలో పార్టీ ని య ౕ ౦ వి ౦ ౦ చ ౕ బ ౦ య ౕ ౦ మండల,బ్లాక్,మున్సిపాలిటీ అధ్యక్షులకు ఆసక్తిగల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆన్లైన్ లో నమోదు చేసుకొని వాటి జిరాక్స్ కాపీలను ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఇవ్వగలరని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ సూచించారు.

# మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో జలమండలి కార్యాలయం ముట్టడింపు,

**- జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సమస్యలను వివరించిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్  మే 31 (నిజం చెబుతాం) మల్కాజ్గిరి ఎంపీ  ఈటల రాజేందర్ నేతృత్వంలో బీజేపీ కార్పొరేటర్లు జలమండలి కార్యాలయం వద్ద ముట్టడింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు , జలమండలి ఎండి  అశోక్ రెడ్డి తో సమావేశమై డివిజన్ లో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో మంచినీటి సరఫరా లోపాలు, మురుగు నీటి పైపుల సమస్యలు, తక్షణ పరిష్కారానికి అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల లోపాలను గురించి బీజేపీ



కార్పొరేటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఎంపి ఈటల రాజేందర్ తో పాటు కార్పొరేటర్లు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల మూడవ తేదీ నుండి భూ భారతి రెవెన్యూ సదస్సులు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 31(నిజం చెపుతాం)నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 03-06-2025 నుండి 20-06-2025 వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది ప్రతి మండలానికి సంబంధించిన రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ సంబధిత తహశీల్దార్ ప్రతి గ్రామంలో ప్రచురిస్తారు ,అందరికీ అందుబాటులో ఉంచుతారు కావున ఇట్టి సదస్సులో రైతులు తమ భూమికి సంబంధించిన సమస్యల పరిష్కారం కొరకు అప్లికేషన్లను స్వీకరించడం జరుగుతుంది ఇట్టి అప్లికేషన్లను పరిశీలించి ఆగస్టు 14 లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుంది కావున రైతులు,పట్టేదారులు వారి యొక్క సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించు కోగలరని కోరనైనది రైతులందరూ తమయొక్క ఆధార్ కార్డు భూమి వివరాలు ,సంబధిత పత్రలతో రెవెన్యూ సదస్సులకు హాజరు కాగలరు అని నారాయణఖేడ్ రెవెన్యూ డివిజినల్ అధికారి అశోక చక్రవర్తి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

## కబ్జాలను తొలగించి ట్రాఫిక్ ను నియంత్రించాలి: ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-ఫుట్పాత్పై కబ్జాలను తొలగించి ట్రాఫిక్ ను నియంత్రించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ సీపీని కోరారు. పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ఉన్నతాధికారులతో సీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని పెద్ద నగరాల్లో ఒకటైన ఇందూర్ నగర అభివృద్ధి, సుందరీకరణకు కృషి చేయాలన్నారు.

## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో జలమండలి కార్యాలయం ముట్టడింపు

**- జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సమస్యలను వివరించిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 31 (నిజం చెబుతాం) మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో బీజేపీ కార్పొరేటర్లు జలమండలి కార్యాలయం వద్ద ముట్టడింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు , జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో సమావేశమై డివిజన్ లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.నగరంలో మంచినీటి సరఫరా లోపాలు, మురుగు నీటి పైపుల సమస్యలు, తక్షణ పరిష్కారానికి అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల లోపాలను గురించి బీజేపీ కార్పొరేటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఎంపి ఈటల రాజేందర్ తో పాటు కార్పొరేటర్లు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వినియోగంతో అనారోగ్యం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-నిజామాబాద్ త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పొగాకు నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారుపొగాకు వల్ల కలిగే అనార్థాలను ప్రజలకు వివరించారు. పొగాకు వినియోగంతో ఎంతో మంది అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ అదేళ్లు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన చక్కటి పరిష్కారం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రోగులకు జిల్లా ఆయుష్ మోడల్ అధికారి గంగాదాసు యోగాసనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శివ ప్రసాద్ పాల్గొన్నారు. యోగా ద్వారా మానసిక ఒత్తిడి, నిద్రలేమి, చికాకు, డిప్రెషన్, అనేక శారీరక రుగ్మతలను దూరం చేయవచ్చునని సూచించారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన భరతనాట్యం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 31 (నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం గురువు కొంగ శ్రీనివాస్ శిష్య బృందం చే భరతనాట్యం ప్రదర్శన ఆద్యంతం అలరించింది. మూషిక వాహన, పుష్పాంజలి, ఆనంద నర్తన, నటేశ కౌతం, శ్రీవిఘ్న రాజాం భజే, దేవి కౌత్వం, నరసింహ స్తుతి, పంబ గణపతి, గరుడ గమన, అలరిపు, స్వరజతి, శ్లోకాంజలి మొదలైన అంశాలను కళాకారులూ అభినయ, నర్తన, వైష్ణవి, రిషిత, గీత, భావన, అభి, హ్రితిక్, హాసిని, శ్రీజ, లక్షిత, శ్రీనిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన నిజామాబాద్ సీపీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సుజనను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం నిజామాబాద్ జిల్లాకు వచ్చిన ఆమెను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కలిసి పూల మొక్కని అందజేశారు

## న్యాయ వ్యవస్థకు వన్నె తెచ్చేలా విధులు నిర్వహించాలి: హై కోర్టు జడ్జి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-న్యాయ వ్యవస్థకు వన్నె తెచ్చేలా న్యాయవాదులు విధులు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సృజన సూచించారు. శనివారం నిజామాబాద్కు వచ్చిన ఆమెను జిల్లా కోర్టు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దాదాన్నగారి మధుసుధన్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించిన కాలంలో న్యాయవాదుల సేవలను జస్టిస్ సృజన కొనియాడారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులకు వీడ్కోలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-పోలీసు శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఘనంగా వీడ్కోలు పలికారు. ఎస్ఐ చాందయ్య, సత్యం, పోలీస్ కానిస్టేబుల్ సాబేర్ హుస్సేన్, ఏఎస్ఐ శ్రీనివాసులు పదవీ విరమణ పొందారు. వారిని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కుల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 31 ( నిజం చెపుతాం )ఉప్పల్ ఎం ఆర్ ఓ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 122 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, వి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక, మొరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద లబ్ధిదారులకు ఇసుక, మొరం అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తహసీల్దార్లకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం తహశీల్దార్లతో సమావేశం నిర్వహించి ప్రత్యేక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

## విద్యుత్ సమస్యలపై సూపరిండెంట్ ప్రతిమ షో మే తో చర్చించిన ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్,






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 31 (నిజం చెబుతాం) శనివారము బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ విద్యుత్ సంస్థ ప్రతిమ షోమే సూపరిండెంట్ ఇంజినీర్ ను కలిసి ఉప్పల్ డివిజన్ నందు ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఉచిత విద్యుత్ వివరాలు,కరెంటు స్థంబాలు వాటి పైన వేలాడే కేబుల్స్ , పలు సమస్యల పై చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఫనీంద్ర మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితం అన్నారు కానీ మేము మా నాయకులతో కలిసి బస్తీలలో , కాలనీలలో తిరిగినప్పుడు ప్రజలు గృహ జ్యోతి పథకం అందలేదని ఫిర్యాదు చేసారు అని అన్నారు , అలాగే వీధి స్థంబాలు పక్కకి ఒరిగి వున్నాయి ముఖ్యంగా సౌత్ స్వరూపనగర్ , శాంతినగర్ , రాఘవేంద్ర నగర్ , భరత్ నగర్ విజయపురి కాలనీలలో వాటిని వెంటనే యుద్ధప్రాతిపాదికన సరిచేయాలి అందులో ఇపుడు వస్తున్నది వర్షాకాలం , ప్రైవేట్ కేబుల్స్ , నెట్ కేబుల్స్ చాలా వరకు గోవర్నమెంట్ కరెంటు స్తంభాలపై వేలాడుతున్నాయి, వాటిని వెంటనే తొలగించి ఆయ ప్రైవేట్ కంపెనీ లపై చర్యలు తీసుకోవాలని, అవసరమైన చో చోటు చెట్లు ట్రిమింగ్ చేయించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించండి, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ లో కొత్తగా ఏర్పాటు చేసిన వీధి లైట్లు పనులలో జాప్యాన్ని వెంటనే పరిష్కరిస్తారని యాక్సిడెంటల్ జోన్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్స్ షిఫ్ట్ చేసి ప్రజల ఇబ్బందులకు గురికాకుండా చూస్తారని అన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మ రెడ్డి బలవంత చారి తీగ విఠల్ రావు ముదిరాజ్, పంజాల శ్రవణ్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, దువ్వాళ రమేష్, నర్సిరెడ్డి, అంజి రెడ్డి బెండే శ్రీనివాస్, అడెపు రమేష్, గుండె పునీందర్, స్వామి గౌడ్, సతీష్ గౌడ్ అశోక్ చారి, అభిరామ్ సునీల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలి: కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31 (నిజం చెపుతాం):-భూభారతి చట్టం కింద భూ సమస్యలపై రైతులు, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు వీలుగా జూన్ 3 నుంచి అన్ని మండలాల్లో గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ, అంశాలపై అవగాహన కల్పించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 31(నిజం చెవుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గంనగల్ గిద్ద మండల పరిధిలోని కారస్ గుత్తి గ్రామం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం రోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్యులతో సిబ్బందులతో మాట్లాడుతూ కరస్ గుత్తి గ్రామం చుట్టూ పక్కల చాలా తండాలు ఉన్నాయని అమాయకమైన పేద ప్రజలు ఆసుపత్రికి వస్తారని వారికి సరైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది అందరూ తప్పకుండా వారి డ్యూటీ సక్రమంగా నిర్వహించాలని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.అనంతరం ఆసుపత్రి యొక్క రిజిస్టర్ ఎమ్మెల్యే చెక్ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు గంగా రెడ్డి, సచిన్ పాటిల్,నారాయణ జాదవ్ ఎస్టి సెల్ నాయకులు,అంజి రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్, రహీం,పండరి, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 31(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు విజయ్ కుమార్ శేట్కర్ గారి కాంప్లెక్స్ నుండి ఇప్పుడు యూనియన్ బ్యాంక్ గాల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం పక్కన మార్చిన సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొరకు ఏర్పాటు చేసిన నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారితోపాటు బసి రెడ్డి,రాహుల్ రెడ్డి,సంగన్న న్యాయవాది,శ్రీకాంత్ రెడ్డి, బి.రాజు బ్యాంక్ మానేజర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ గుండెపోటుతో ఆకస్మిక మృతి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 31 (నిజం చెపుతాం)సీనియర్ జర్నలిస్టు మాదిరాజు సురేష్ శనివారం ఉదయం తన నివాసంలో పూజలు చేస్తూ గుండె నొప్పి రావడంతో కిందపడ్డాడు కుటుంబ సభ్యులు అతన్ని టి ఎక్స్ హాస్పిటల్ కి తరలించగా అతను గుండె నొప్పితో మరణించినట్లుగా హాస్పిటల్ వైద్యులు దృవీకరించారు, అనంతరం కళ్యాణపురిలోని అతని నివాసానికి అంబులెన్స్ లో తరలించి పార్థివ దేహాన్ని సందర్శకుల నిమిత్తం వారి నివాసం వద్ద ఏర్పాటు చేయగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిలుక నగర్ రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ నివాళు



లర్పించారు మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, గౌర్రెగె కృష్ణ రావుల బాలకృష్ణ గౌడ్ సతీష్ శర్మ సుమన్ శర్మ శ్రీనివాస్ శర్మ, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారి వెంకట్రావు ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్, బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి పరమేష్ సింగ్ దేవసాని బాలచందర్ గోనే శ్రీకాంత్ కొల్లు బాలరాజు రామరాజు యాదవ్ బోరంపేట మురళీకృష్ణ టిఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఈరెల్లి రవీందర్ రెడ్డి తెలుగుదేశం నాయకులు పబ్బితి శేఖర్ రెడ్డి మొదటిరోజు సురేష్ పార్టీవ దేహానికి నివాళులర్పించారు

# అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేత**

**- ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**



వేములవాడ మే 31 (నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలో అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని మూసివేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బన్నాజీకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలో అడ్మిషన్స్ చేస్తున్నారని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలను నడిపిస్తూ అడ్మిషన్స్ చేస్తున్న పాఠశాలలపై తగు చర్యలు తీసుకొని మూసివేయాలని అన్నారు. అదేవిధంగా కొన్ని ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనను పట్టించుకోకుండా విరుద్ధంగా పాఠశాలల ప్రారంభం కాకముందే అడ్మిషన్స్ చేస్తున్నారని, తోక పేర్లు పెట్టుకొని విద్యార్థులను మోసం చేస్తున్నారని పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని విద్యాధికారికి తెలిపారు. వెంటనే అలాంటి పాఠశాలను తనిఖీ చేసి వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనుమతి లేని పాఠశాలల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సాయి భరత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను నరికారు.. తీయడం మరిచారు...

**-ఇబ్బందులు పడుతున్న మహాలక్ష్మి వీధి ప్రజలు**

**- రెండు రోజులు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**

**- వెంటనే తొలగించాలి న్యాయవాది రేగుల రాజ్ కుమార్ డిమాండ్**



వేములవాడ మే 31(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో అమ్మవారి ఆలయానికి తూర్పు భాగంలో గల రోడ్డుపై సెస్ అధికారులు వారి కరెంటు తీగలకు అడ్డుగా వస్తున్నాయని చెట్ల కొమ్మలను ఇష్టం వచ్చిన రీతిలో నరికి రోడ్డుపై పడేయడం జరిగిందని, రెండు రోజులు గడుస్తున్నా వాటిని తొలగించే నాధుడే లేడని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది రేగుల రాజకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా చెట్టుకొమ్మలు ఉండడంతో, వాహనాల రాకపోకలకు, ప్రజా రవాణాకు తీవ్రంగా ఇబ్బంది కలుగుతుందని, పట్టించుకోవాల్సిన సెస్ మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో కాలనీవాసులం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వెంటనే రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

# 1499 రోజులుగా అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం

**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ మే 31(నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1499 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా వాసాల రవి భూలక్ష్మి దంపతులు, బావుసాయి పేట శ్రీనివాస్ గాయత్రి దంపతులు, సరిపెల్లి మల్లేశం లత దంపతులు, జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, పసుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్వీట్ హౌస్ జగదంబ షాపు ప్రారంభోత్సవం

ఇల్లంతకుంట మే31( నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద జగదంబ స్వీట్ హౌస్ (రాజస్థాన్ )షాపు ప్రారంభోత్సవంలో ఇల్లంతకుంట మాజీ ఎంపీపీలు వెంకట రమణారెడ్డి,గుడిసె ఐలయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం షాప్ యాజమాని బాబు సింగ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మామిడి సంజీవ్,యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# టీజేఎఫ్ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన జర్నలిస్టులు

వేములవాడ మే 31(నిజం చెపుతాం)తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈరోజు (శనివారం) హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభనకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో జిల్లా నుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్లపల్లి, మే 31, (నిజం చెపుతాం) నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ఎంత గానో అండగా ఉంటుందని పేర్కొన్న తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ జే టోనీ, తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన బోయ నర్సవ్వకి పదహేడు వేల ఐదు వందల రూపాయలు (17,500), బుర్ర మల్లవ్వకి పదహేడు వేల ఐదు వందల రూపాయల (17,500) చెక్కులను, లబ్ధిధారులకు స్థానిక నాయకులతో కలిసి అందచేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డిలకి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధి దారులు, వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉ పాధ్యక్షుడు మునిగేలా రాజు, మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా కార్యదర్శి సత్తు



శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ల శ్రీకాంత్, ఎడ్ల తిరుపతి, ఎండీ . హనీఫ్, సుంచుల కిషన్, గనది కిషన్, దేవదాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**- పండగ వాతావరణంలో లబ్ధిదారుల సంబరాలు:**

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ:**

తంగళ్లపల్లి, మే 31, (నిజం చెపుతాం)పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ, తంగళ్లపల్లి మండల పరిధిలోని పాపాయి పల్లె, రామన్నపల్లె, బస్వాపూర్ నేరెళ్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన అధికారులు, నాయకులు ప్రజలకు అండగా ఉండి ప్రజా పాలన అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వానిదని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, ఆరు గ్యారంటిలను అమలు చేస్తున్నాని పేర్కొన్న నాయకులు, ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం చేసిన నాయకులు, లబ్ధిదారులు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీలకు కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు. ఈ



కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ లింగాల భూపతి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మునిగేలా రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్, మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రాజేశ్వర్ రావు, కిషన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా అహల్యాబాయ్ హోల్కర్ జయంతి..

**- మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అహన్య రాజు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)శనివారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన పుణ్య శ్లోక,లోకమాత రాణి అహల్య భాయి 300 వ జన్మదినోత్సవం పురస్కరించుకొని మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు అహన్య రాజు మాట్లాడుతూ ఒక సాధారణ భారతీయ మహిళ అసాధారణ పరిస్థితులు ఎదురైనప్పుడు అసమానమైన ప్రజ్ఞ కనబరుస్తూ వీరనారిగా మారుతుంది,అనడానికి రాణి అహల్యాబాయి హోల్కర్ ఒక ఉదాహరణ అని మహారాష్ట్రలోని చౌండి గ్రామంలో జన్మించిన అహల్య మరాఠా సర్దార్ ఖండేరావుని వివాహం చేసుకొని 19 ఏళ్లకే యుద్ధంలో భర్త మరణించినా మామ నేర్పిన యుద్ధ విద్యలు రాజనీతి పరిపాలనలో నేర్చుకున్నారుమామ మరణించి, తర్వాత సంవత్సర కాలానికే తన ఏకైక కుమారుడు కూడా మృతి చెందడంతో అహల్యాబాయి




హోల్కర్ అందరినీ పోగొట్టుకున్నా ధైర్యం కోల్పోకుండా తన రాజ్య ప్రజలకు నేనున్నాను అంటూ ఇండోర్ సామ్రాజ్య రాణిగాబాధ్యతలు స్వీకరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.పురుషోత్తం రెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎఫ్‌సిఐ చైర్ పర్సన్ కు సన్మానం..

**– డి.గోపాల్ నారాయణ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)గద్వాల ఎంపీ డీకే అరుణ స్వగృహంలో మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డి కె అరుణ కి కేంద్ర ప్రభుత్వము ఎఫ్ సి ఐ కమిటీ తెలంగాణ చైర్పర్సన్ గా సెంట్రల్ గవర్నమెంట్ తెలంగాణ స్టేటు కు నియమించిన సందర్భంగా షాద్ నగర్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అసోసియేషన్ కన్స్యూమర్, క్యాట్కో, తెలంగాణ స్టేట్ తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ శ్రీ.డి. గోపాల్ నారాయణ మరియు కన్స్యూమర్ యాక్టివిస్ట్ షాద్ నగర్ బిజెపి యువ నాయకుడు బి రంగన్న గౌడ్,సన్మానం చేయడం జరిగింది.

# పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి..






**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని,ఇలాంటి దుర్వ్యసనాల వలన కుటుంబాలు ఎన్నో వీధిన పడ్డాయని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్.సునిత అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగంగాఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు దూరంగా ఉండి సమాజానికి సానుకూల ఆదర్శవంతునిగా ఉండాలని సూచించారు అదేవిధంగా ధూమపానం చెయ్యము అని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటాము అని మా కుటుంబ సభ్యులను స్నేహితులను పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంచడానికి ప్రేరేపిస్తామని న్యాయవాదులు,కోర్టు సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ జి కళార్చన మరియు జూనియర్ సివిల్ జడ్జ్ బి.శ్రీలత కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీఐ దరఖాస్తులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు...







**- ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)నేడు మహబూబ్ నగర్ లో జరిగిన (ఆర్టిఐ) రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రోగ్రాం సందర్భంగాసామాన్యులకి బ్రహ్మాస్త్రంగా పని చేస్తున్న సమాచార హక్కు చట్టం ప్రకారం చేసుకున్న దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు. శనివారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆర్టీఐ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ అందరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ ను జిల్లా అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచారం కోసం ఇచ్చిన దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం చేసి, కాలయాపన చేస్తే సహించేది లేదని, ఆ అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని, రాష్ట్ర కమిషన్ స్థాయిలో కాకున్నా కోర్టు వరకు వెళ్లి పోరాడుతూ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదని ధ్వజమెత్తారు. చాలా కార్యాలయాలలో అడిగిన సమాచారం ను అధికారులు కావాలని నిర్లక్ష్య ధోరణితో, కాలయాపన చేస్తూ, కొన్ని చోట్ల తప్పుడు సమాచారం,మరికొన్ని చోట్ల అసంపూర్తిగా సమాచారం ఇస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ చట్టం ప్రకారం సెక్షన్లను అనుసరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గుజ్జుల రవి కుమార్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరేష్, మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి బీంరెడ్డి, ఉపాధ్యక్షులు పొల శేఖర్, కోశాధికారి శ్రీనివాస్, మహబూబ్ నగర్ డివిజన్ అధ్యక్షులు బండి మల్లేష్, మండల రూరల్ అధ్యక్షులు ప్రసాద్, మహ్మద్ బాద్ మండల అధ్యక్షులు ముకుందా, అడ్డాకుల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కౌకుంట్ల మండల అధ్యక్షులు సంతోష్, ముసాపెట్ మండల అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి మామిల్ల శ్రీనివాస్, కోశాధికారి నాగవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి






**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప ప్రీమియర్ లీగ్ 2025 మూడవ రోజు సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించి ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు క్రీడాకారులను నిర్వాహకులు ఎమ్మెల్యే కి పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ లో మెలుకువలు నేర్చుకోవాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అచ్చుగట్ల అంజయ్య, గుండా మనోహర్, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు సంతోష్ , నరేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం..

**- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా**
**-శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి సంయుక్తంలో ఉచిత కంటి వైద్య శిబిరం**
**-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం**
**- సునీల్ వాల్మీకి సోషల్ మీడియా కన్వీనర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ప్రజలకు జూన్ 2,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి సంయుక్తంలో ఉచిత కంటి వైద్య శిబిరం తేదీ జూన్ 2-06-2025 సోమవారంసమయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు.స్థలం శ్రీ అభయాంజనేయ రామలింగేశ్వర స్వామి దేవస్థానం దగ్గర,20వ వార్డు,గాంధీనగర్, వనపర్తి.




# పాలమూరులో ట్రిపుల్ ఐటి కళాశాల...



**- ఎన్,ఎస్,యు,ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)పాలమూరు జిల్లాలో రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్ ను పాలమూరు లో ఏర్పాటు చేయడం తెలంగాణ విద్యార్థుల తరుపున పాలమూరు జిల్లా లో ఉన్న విద్యార్థుల తరుపున తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించి విలేకరుల సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అహంకార పాలన వీడి ప్రజలు ప్రజా పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీకారం చుట్టినప్పటి నుండి విద్యార్థులకు మంచి భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు వేస్తుంది.గత ప్రభుత్వం లో ప్రశ్న పత్రాలు లీకేజీ ,బ్యారేజ్ ల లీకేజీ ,చివరికి సొంత బిడ్డ తమ అంతర్గత సమస్యలను తండ్రి కి లేఖ రాస్తే అది కూడా లీకేజీ చేసిన ఘనత లీకేజీ అహంకార ప్రభుత్వానిది ఇలాంటి ఎన్నో రకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థి లోకానికి ఊరట కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1 ఉద్యోగాల కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ టి జి పి ఎస్ సి విడుదల చేసింది. ఈ జాబితా గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల ఫలితాల ఆధారంగా రూపొందించబడింది. 563 ఖాళీలను భర్తీ చేయడానికి నిర్వహించిన ఈ పరీక్షలో మొత్తం 31,382 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించారు.అంతే కాకుండా గ్రూప్ 2,3,4వంటి పోటీ పరీక్షలు కూడా పటిష్ట బందోబస్తు తో సజావుగా జరిపించిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదే దీనితో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాంటి తరుణం లో పాలమూరు జిల్లా కి ఐఐటీ క్యాంపస్ రావడం వలన చాలా మంది ఉన్నత చదువులు చదువు కోవాలనే విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతం లో విద్యాపర్తి గా పేరు పొందిన వనపర్తి లో డిగ్రి, పీజీ,కళాశాల తెప్పించి ఎన్నో రకాల కోర్సు లను కూడా ప్రవేశ పెట్టీ వనపర్తి నీ అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీనే. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మన ఉమ్మడి పాలమూరు జిల్లా కావడం విద్యార్థుల యొక్క అదృష్టం.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్.ఆర్ సునీత,జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వనపర్తి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)బ్యాంకు వారు, ఫైనాన్స్ సంస్థలు మరియు ఇతరులు, కోర్టులలో వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ 09.06.2025 నుండి 14.06.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా 05.05.2025 నుంచి 19.05.2025 వరకు ముందస్తు లోక్ అదాలత్ జిల్లా లోని అన్ని కోర్టు లలో నిర్వహించడం జరుగుతుంది అని, కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎం. ఆర్. సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వనపర్తి ఒక ప్రకటనలో తెలియజేసారు.పై ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గాని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసును రాజీ పరుచుకోవాలని కోరుకుంటున్నాము అని తెలియజేస్తే న్యాయ సేవా అధికార సంస్థ వారికి సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొని వారి కేసును ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో మరియు వారి న్యాయవాదుల సమక్షంలో లేదా మధ్యవర్తిత్వము నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనడానికి ప్రయత్నం చేసి ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేట్టుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. పై ప్రత్యేక లోకదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమౌంట్ చెల్లించే విధంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారని, కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోకాదాలత్ లని పై తేదీలలో సద్వినియోగం చేసుకోవాలి అని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు





**- అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)శనివారం గొల్లపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అదనపు కలెక్టర్ తల్పునూర్, సకలపల్లి, రేపల్లి, గోపాల్‌పేట్, చిర్కపల్లిలోని వరి కొనుగోలు కేంద్రాలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే వరిని కొనుగోలు కేంద్రాల నుండి ఎగుమతి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. “ప్రతి గింజనూ సేకరిస్తాం,” అని ఆయన స్పష్టం చేశారు.త్వరలో ధాన్యం తరలించే ప్రక్రియను వేగవంతం చేస్తామని,ఎక్కువ సంఖ్యలో లారీలను అందుబాటులోకి తీసుకువచ్చి ధాన్యం త్వరగా తరలిపోయేలా చూస్తున్నామని తెలిపారు. ధాన్యంపై తప్పకుండా టార్పాలిన్‌లు కప్పి వర్షం నుండి కాపాడుకోవాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు ఎవరికీ ఎటువంటి అదనపు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన పునరుద్ఘాటించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో విక్రయించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.

# రాష్ట్ర ఎఫ్ సి ఐ చైర్ పర్సన్ కు సన్మానం..

**- డి.గోపాల్ నారాయణ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 31 (నిజం చెపుతాం)గద్వాల ఎంపీ డీకే అరుణ స్వగృహంలో మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డి కె అరుణ కి కేంద్ర ప్రభుత్వము ఎఫ్ సి ఐ కమిటీ తెలంగాణ చైర్పర్సన్ గా సెంట్రల్ గవర్నమెంట్ తెలంగాణ స్టేటు కు నియమించిన సందర్భంగా షాద్ నగర్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అసోసియేషన్ కన్స్యూమర్, క్యాట్కో, తెలంగాణ స్టేట్ తరపున సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ శ్రీ.డి. గోపాల్ నారాయణ మరియు కన్స్యూమర్ యాక్టివిస్ట్ షాద్ నగర్ బిజెపి యువ నాయకుడు బి రంగన్న గౌడ్,సన్మానం చేయడం జరిగింది.



# నిజాయతి కి మరోపేరు అబ్దుల్ రెహమాన్



- ఇతని రూట్ సెపరేట్
- స్వంత జీతం తో పేద విద్యార్థులకు సేవ
- అవినీతి అంటే కన్నెరా చేసే నైజం, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే అతని ఆశయం
- ఉన్నత ఉద్యోగం చేస్తూనే, వ్యవసాయం పైన మక్కువ

ఏటూరునాగారం మే 31(నిజం చెపుతాం)అబ్దుల్ రెహమాన్ పుట్టింది.ఖమ్మం జిల్లా. రెహమాన్ తల్లి తండ్రులు వ్యవసాయ కుటుంబం. ఇతను చిన్నపాటి నుండే సమాజం లో జరిగే కుల వివక్ష పట్ల అసహనము కలిగిన వ్యక్తి. కులాల పేరుతో జరిగే విబేధాలా పట్ల అసహనం పొందే వారు. చదువు కుంటే సమాజం లో మార్పు తేవచ్చు అని, ఉన్నతమైన చదువు %మీాజ దీజుణ% చదివి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా 2005 ఉద్యోగం పొందరు. తర్వాత రెంజర్ గా 2022 ప్రమోషన్ పొందరు. ఆ తర్వాత 2024 లో ఏటూరునాగారం లో సౌత్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకోని, అడవిలో ఎలాంటి ఆసంగిక కార్యక్రమం లు జారకుంట, యువత పైన ప్రత్యేక ద్రుష్టి సారించి అలాగే ప్లాస్టిక్ నిషేధం చేస్తూ, ఆదివాసుల ను చైతన్య పరుస్తూ, చదువు మాత్రమే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయి అని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం లు కల్గిస్తూ, జీతం కోసం కాకుండా, ఆశయం కోసం పని చేస్తూ తన దైన ముద్ర వేసుకుంటున్న ఏటూరునాగారం సౌత్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# మా విద్యార్థుల గోస పట్టించుకోండి,



- ఎమ్మెల్యే మురళి నాయక్.
- మీరు ఉండేది అద్దాల మేడల్లో మేము ఉండేది మురికి వాడలో నా ?
- ఇదేనా ప్రజా పాలన అంటూ ఎమ్మెల్యే మురళి నాయక్ పై ఆగ్రహం వెల్లబుచ్చిన విద్యార్థులు, కాలని వాసులు.
- డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వున్న ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహం ఎదుట బురదలో వరి నాట్లతో నిరసన తెలిపారు.
- డి.ఎస్.ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు, సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్.

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, మే 31,( నిజం చెప్తా%శీ% న్యూస్) కోటి రూపాయలతో మహబూబాబాద్ పట్టణంలో గత ప్రభుత్వం నిర్మించిన ఫౌంటెన్ కు కూలగొట్టి మళ్ళీ కొత్త ఫౌంటెన్ లు నిర్మిస్తున్నారు. కానీ ఒక లక్ష రూపాయలు పెట్టీ డ్రైనేజ్ సమస్య పరిష్కరించడం చేత అవ్వడం లేదా.కక్ష రాజకీయాలు కాకుండా - అభివృద్ధి రాజకీయాలు చేయండి, ప్రజాధనాన్ని వృధా చేయకుండా విద్యారంగ సమస్యలను పరిష్కరించండి.డ్రైనేజ్ వాటర్ ప్రవాహంతో విద్యార్థులు ఉపయోగించే మంచినీళ్ల బావి కూడా డ్రైనేజీగా మారిపోయింది.ఈ మంచినీళ్లేవిద్యార్థులుఉ పయోగించడంతో విద్యార్థులకు స్కిన్ ఎలర్జీతోదద్దుర్లువచ్చాయి.అనంతరం విద్యార్థులతో కలిసి హాస్టల్ పరిసర ప్రాంతాల్లో, రైల్వే ట్రాక్ ప్రాంతంలో కలిసి డిఎస్ఎఫ్ నేతలు సమస్యను తెలుసుకున్నారు.తక్షణమే వసతి గృహాల ముందు డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, హాస్టల్ ఎదుట రోడ్డు నిర్మించాలని లేనియెడల డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో, విద్యార్థులతో, కాలనీవాసులతో కలిసి భారీ ఆందోళన కార్యక్రమాలు చేస్తామనిహెచ్చరించారు.కాలనీవాసులు బద్రి కూడా తమ బాధను డి ఎస్ ఎఫ్ ఐ నేతలతో పంచుకొని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ,నేతలుతరుణ్,నరేష్,వెంకటేష్,భాను, ప్రసాద్,వినయ్, పవన్, గణేష్, అజయ్, సునీల్, మోహన్, నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లో ప్రసవం... తల్లి, బిడ్డ క్షేమం..

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 31: భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పీకే స్తంభంపల్లి గ్రామానికి చెందిన ఓ నిండు గర్భిణి అత్యవసర సేవల అంబులెన్స్ లోనే ప్రసవించింది. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ చంటి తెలిపిన ప్రకారం... మహాముత్తారం మండలం పీకే స్తంభంపల్లి గ్రామానికి చెందిన ఆర్గా సుమలత(21) కి ఇంటివద్ద తెల్లవారు జామున 4 గంటల సమయంలో నొప్పులు రావడంతో ఆమె భర్త సుమన్ వెంటనే 108 కి కాల్ చేయగా, తక్షణమే స్పందించిన 108 సిబ్బంది గ్రామానికి చేరుకుని గర్భిణి నీ భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి అంబులెన్స్ వాహనంలో తీసుకు వస్తుండగా మార్గ మధ్యలోనే 5 గంటల 30 నిమిషాల సమయంలో గర్భిణీ సుమలత కి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో గమనించిన ఈఎంటీ చంటి ఈఆర్సీపి అనుమతి తో అంబులెన్స్ లోనే పైలట్ రాజు సహకారంతో డెలివరీ చేసి, మగ బిడ్డ పుట్టిందని గర్భిణీ కి తెలిపారు. తల్లి బిడ్డ ఇద్దరు కూడా క్షేమంగా ఉన్నారని అనంతరం వందపడకల ఆసుపత్రి లో అడ్మిన్ చేసామని

# మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలు, “

- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం.
- డాక్టర్, రవి రాథో డ్.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య ఆరోగ్యశాఖ అధికారి.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే.31. (నిజం చెప్తా%శీ% న్యూస్).ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వరల్డ్ నో టొబాకో డే ని ఏటా మే 31న జరుపుకుంటామని, ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం, పొగాకు నియంత్రణ విధానము లో మార్పుల చేయడం కోసం పొగాకు నియంత్రణను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యం ఆరోగ్యకరమైన జీవనం మరియు భవిష్యత్తు తరాలను రక్షించడానికి దోహదం చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సభ్య దేశాలు 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేసి, పొగాకు మహమ్మారి, దాని వలన సంభవించే నివారించదగిన మరణాలు, పొగాకు ఉత్పత్తులను వాడడం ద్వారా వచ్చే వ్యాధులపైన దృష్టిని కేంద్రీకరించింది. ఒక దేశం యొక్క పొగాకుకు సంబంధించిన ప్రస్తుత భవిష్యత్తు స్థితిని చర్చించడానికి కూడా ఈ రోజు ఒక ప్రత్యేకత గా ఉపయోగించబడుతుంది. ఉదాహరణకు పొగాకు వినియోగంలో భారతదేశం 275 మిలియన్ల పొగాకు వినియోగదారులతో ప్రపంచంలో అత్యధిక స్థాయిలో ఉంది. దేశంలో విస్తృతంగా వ్యాపిస్తున్న వ్యసనాన్ని అరికట్టేందుకు భారత ప్రభుత్వం ధూమపాన విరమణ హెల్ప్‌లైన్‌ను కూడా ప్రారంభించింది.పొగాకు వినియోగించడం వలన మరణాలకు ప్రధాన కారణమని, దాని వినియోగదారులలో సగం మందిని అకాలంగా చంపేస్తుందని, కాని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, మధుమేహం, ఇతరములు 30 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలలో మొత్తం ఎన్‌సిడిల మరణాలలో 14% పొగాకు కారణంగా ఉంటున్నాయి. ఈ దృష్ట్యా ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా పాటిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ “ మెరిసే ఉత్పత్తులు చీకటి ఉద్దేశాలు” ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం 31-05-2025పొగాకును ఉపయోగించడం వలన ప్రపంచవ్యాప్తంగా దాని వినియోగదారులలో సగం మందిని చంపుతుంది, దీని ఫలితంగా ప్రతి సంవత్సరం 8 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. 7 మిలియన్లకు పైగా మరణాలు నేరుగా పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. అయితే దాదాపు 1.2 మిలియన్ మరణాలు ధూమపానం చేయనివారు సెకండ్ హ్యాండ్ పొగకు గురికావడం వల్ల సంభవిస్తాయి. 80% పొగాకు వినియోగదారులు తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో నివసిస్తున్నారు, ఇక్కడ పొగాకు సంబంధిత అనారోగ్యం,మరణాల భారం ఎక్కువగా ఉంటుందిఅన్ని రకాల పొగాకులు ఆరోగ్యానికి హానికరం, సిగరెట్, ధూమపానం అనేది ప్రపంచవ్యాప్తంగా పొగాకు వాడకం యొక్క అత్యంత సాధారణ రూపం, అయితే వాటర్ పైప్ పొగాకు, పొగలేని పొగాకు వంటి ఇతర ఉత్పత్తులు కూడా ఆరోగ్య ప్రమాదాలకు దోహదం చేస్తాయి.ఈ నేపథ్యంలో జిల్లాలో ఈ క్రింది కార్యకలాపాలు నిర్వహించడానికి ప్రణాళిక చేసి జిల్లా లోని అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను ఆదేశించడం జరిగినది.జిల్లాలో సమన్వయ సమావేశాల నిర్వహణ, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం.పోలీసు శాఖతో సమన్వయంతో సి ఓ టి పి ఏ, (సిగరెట్ అండ్ అదర్ టోబాకో ప్రాడక్ట్ ఆక్ట్ ) 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం , సెక్షన్ 4 (బహిరంగ ప్రదేశాలలో ధూమపాన నిషేధం) సెక్షన్ 6 (విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం %ఢ% పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం) 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు మరియు చట్టం యొక్క సెక్షన్ 7 (చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం) చేయడం. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాల గురించిన అవగాహనను గణనీయంగా పెంచుతాయి. పొగాకు మహమ్మారిని సమర్థవంతంగా పర్యవేక్షించడానికి మరియు పాలసీ అమలును తెలియజేయడానికి నిఘా చాలా కీలకం. పొగాకు పైన పన్నులు వేయడం అనేది అభినందనీయమైనది ,అయితే వాటి అమలు ప్రపంచవ్యాప్తంగా మారుతూ ఉంటుంది. ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, ప్రచారాలు,కమ్యూనిటీ ఔట్రీచ్ ద్వారా పొగాకు వాడకం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలను గురించి సమాచారాన్ని ప్రజాలలోకి విరివిగా తీసుకెళ్లవలిసిన ఆవశ్యకత చాలావుంది అని పేర్కొన్నారు.జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ:-పొగాకు ఉత్పత్తులను మానివేయాలనుకునే పొగాకు వినియోగదారులకు కౌన్సెలింగ్, హెల్ప్ లైన్‌లు మరియు అవగాహన కార్యక్రమములు నిర్వహించాలని, అవగాహన పెంచడానికి, పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి పాఠశాలలు, కార్యాలయాలు, కమ్యూనిటీ సంస్థలతో కలిసి పని చేయాలని, పొగాకు రహిత భవిష్యత్తును సృష్టించడంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ఆఫీసర్స్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆరోగ్య విద్య బోధకులు కెవి రాజు,పురుషోత్తం, శారద, ఆశ నోడల్ ఆఫీసర్ సక్కుబాయి,సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, డిడిఎం సోమిత్,రాజ్ కుమార్, ఎర్లీ కంప్యూటర్ అరుణ్,మనోహర్, టీవీ కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్, అరుణ్, ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నో టొబాకో అవగాహన ర్యాలీ తీసిన జిల్లా వైద్యాధికారి





ఏటూరునాగారం(ములుగు) మే31 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ రాష్ట్ర కుటుంబ సంక్షేమ మరియు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కమిషనర్ ఆదేశానుసారం రోజు వరల్డ్ నోటుబాకో ర్యాలీని ప్రధాన ఆస్పత్రి ములుగు నుండి బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ప్రజలలో “నోబిటుబాకో” ఆలోచన కలిగించి గుట్కా, తంబాకు, సిగరెట్ బీడీ లాంటివి కి ప్రజలను దూరంగా ఉంచడమే ఈ ర్యాలీ ఉద్దేశమని, భారతదేశంలో మూడు లక్షల పైచిలుకు మరణాలు కేవలం పొగ త్రాగడం వలనె సంభవిస్తున్నాయని, పొగాకులో ఉండే నికోటిన్ అనే పదార్థము మెదడుపై పనిచేసి మత్తు బానిసలుగా గురవుతున్నారని తెలిపారు. గుట్కా, తంబాకు ,సిగరెట్, బీడీ పొగ ఉత్పత్తులలో ఉత్పత్తులలో 69 రకాల క్యాన్సర్ కారక రసాయనాలు ఉంటాయని అవి వాడడం వలన లంగ్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ లు వస్తాయని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం వలన తాగే వ్యక్తితో పాటు ఇతరులకు కూడా ఈ అనర్ధాలు సంభవిస్తాయని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో సినిమా హాల్లో మార్కెట్లలో విద్యాసంస్థలలో మరియు ఆసుపత్రుల వంటి ప్రదేశాలలో పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు వాడడం చట్టరీత్యా నేరమని అది ఉల్లంఘించిన వారిపై రెండు వేల రూపాయల జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం పొగాకు దూరంగా ఉందాంబి ఆరోగ్యంగా జీవిద్దాం, గుట్కాలు తినొద్దుబి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు ,పొగాకు వాడొద్దుబి క్యాన్సర్కు గురి కావొద్దు, అనే నినాదాలతో పాటు సమాజంలో ని ప్రజలను పొగాకు దూరంగా ఉంచుతామని ప్రతిజ్ఞ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ్ అన్వేష్ డెమో సంపత్ డిపి ఏమో సాంబయ్య, ఎన్సిడి కోఆర్డినేటర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు రాయిని గూడెం దేవేందర్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య మరియు వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరంతరం కార్మిక పక్షం సీఐటీయూ...

- జూన్ 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్...



తొర్రూరు మే 31(నిజం చెప్పుతాం)నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికుల పక్షం ఉండేది సిఐటియు అని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ అన్నారు. శనివారం రోజు సిఐటియు కార్యాలయం ముందు సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరించిన మండల కార్యదర్శి జమ్ముల శ్రీను జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కార్యక్రమాని ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ, కార్మికులు కష్టజీవుల కోసం 1970 మే 30న సిఐటియు ఏర్పడి సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులకు కూలి రేట్లు పెరగాలని జీతాలు పెరగాలని పని భద్రత కల్పించాలన్న, పని గంటలు తగ్గించాలన్న, పెట్టుబడి దార్ల బడా భూస్వాముల మెడలు వంచి కార్మికులకు అండగా ఉండే కార్మిక సంఘమే సిఐటియు అని అన్నారు. రోజురోజుకి కార్మికుల పైన ఎన్నెన్నో నిర్బంధాలు వచ్చినా ఎదురొడ్డి పోరాడినటువంటి సంఘమే సిఐటీయు అని ఆయన కొనియాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్మిక చట్టాలను రద్దుచేసి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ఈ కార్మిక లేబర్ కోట్లకు వ్యతిరేకంగా సిఐడి ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు దేశమంతా తీవ్రతరం అవుతున్నా సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మెడలు వంశీ కార్మిక లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని జూన్ 9న కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ నాటి నుండి నీటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోట్లకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిఐటియు సంఘం ఎప్పుడూ కార్మికులకు తోడుగా ఉంటుందని, అలాగే కార్మిక ,కర్షకులు సంఘం బలోపేతానికి తోడ్పడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు. వెంకటేశ్వర్లు, యాకన్న, పాష, సురేష్, రవి, సైదులు, వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కోసం విద్యార్థుల దరఖాస్తు స్వీకరణ

మహబూబాబాద్ మే 31 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తాం న్యూస్) జిల్లా కలెక్టర్ ( షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ) మహబూబాబాద్,2025 - 26 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పథకం కింద ఒకటో తరగతి మరియు ఐదో తరగతిలో ప్రవేశమునకు కల్పించుటకు గాను జిల్లాలకు ఒకటవ తరగతికి (47 )సీట్లు మరియు ఐదో తరగతికి (50) సీట్లు కేటాయించబడినవి కావున షెడ్యూల్ కులమునకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తేదీ :02. 06. 2025 నుండి 16.06. 2025 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోనగలరు

పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్ /మున్సిపల్ బోర్డ్ / తాసిల్దార్ గారి ద్వారా జారీ చేయబడినది అంగీకరించబడును విద్యార్థుల వయసు:1) ఒకటవ తరగతికి తేదీ: 01.09.2019 నుండి 31. 08. 2020 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులు)

2) ఐదవ తరగతికి తేదీ:01.09.2015 నుండి31.08.2016 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులు)

గమనిక : ఒక కుటుంబంలో ఒక విద్యార్థిని విద్యార్థికి మాత్రమే ఈ పథకము క్రింద అరువులు.

# 108 అంబులెన్స్ లో ప్రసవం... తల్లి, బిడ్డ క్షేమం..

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 31: భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పీకే స్తంభంపల్లి గ్రామానికి చెందిన ఓ నిండు గర్భిణి అత్యవసర సేవల అంబులెన్స్ లోనే ప్రసవించింది. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ చంటి తెలిపిన ప్రకారం... మహాముత్తారం మండలం పీకే స్తంభంపల్లి గ్రామానికి చెందిన ఆర్గా సుమలత(21) కి ఇంటివద్ద తెల్లవారు జామున 4 గంటల సమయంలో నొప్పులు రావడంతో ఆమె భర్త సుమన్ వెంటనే 108 కి కాల్ చేయగా, తక్షణమే స్పందించిన 108 సిబ్బంది గ్రామానికి చేరుకుని గర్భిణి నీ భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి అంబులెన్స్ వాహనంలో తీసుకు వస్తుండగా మార్గ మధ్యలోనే 5 గంటల 30 నిమిషాల సమయంలో గర్భిణీ సుమలత కి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో గమనించిన ఈఎంటీ చంటి ఈఆర్సీపి అనుమతి తో అంబులెన్స్ లోనే పైలట్ రాజు సహకారంతో డెలివరీ



చేసి, మగ బిడ్డ పుట్టిందని గర్భిణీ కి తెలిపారు. తల్లి బిడ్డ ఇద్దరు కూడా క్షేమంగా ఉన్నారని అనంతరం వందపడకల ఆసుపత్రి లో అడ్మిన్ చేసామని తెలిపారు.

# చిన్నకోడెపాక బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

జయశంకర్ భూపాలపల్లి,కొత్తపల్లిగోరి (నిజం చెపుతాం) మే 31: భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామంలో శ్రీ భూలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాల, బొడ్రాయి వద్ద టెంకాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. చిన్నకోడెపాక గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామని ఈ



సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి,రేగొండ (నిజం చెపుతాం) మే 31: రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ఆధునిక వ్యవసాయ విధానంలో ఉత్పత్తి పెంచుకొని ఆదాయం పొందాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేసి అత్యధిక దిగుబడులు పొందాలని



సూదించారు. భూసారాన్ని కాపాడటం కొరకు సేంద్రీయ పద్ధతిలో లాభసాటి వ్యవసాయాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**- శాసనసభ్యులు డా"భూక్యా మురళీ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, మేము 31,( నిజంచెప్తా%శీ% న్యూస్,,).మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ మండల%శీ%,లోని మున్సిపాలిటీకి సంబందించిన (194) మంది లబ్ధిదారులకు గాను రూ " కోటి 94 లక్షల 22వేల 504 రూపాయల/ - విలువగల చెక్కులను సోమవారం లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే, డాక్టర్ మురళీ నాయక్. కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని, అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కాంగ్రెస్ పథకాలే అని ఎమ్మెల్యే డా"మురళీ నాయక్ అన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ,గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారని అన్నారు, రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి , ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు, గత పాలకుల నిర్లక్ష్యపు



పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు , మండలం పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, వార్డ్ నెంబర్లు, యూత్ నాయకులు,,కార్యకర్తలు, లబ్ధిదారులు,అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, పాల్గొన్నారు.

# రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన టీజేఎఫ్ శ్రేణులు

తొర్రూరు మే 31(నిజం చెప్పుతాం) హైదరాబాద్ లోని జలవిహార్ లో శనివారం టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రజతోత్సవ కార్యక్రమానికి తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టీజేఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు తీగల కృష్ణారెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ కృష్ణ ప్రసాద్ గజ్జల వినోద్ రెడ్డి, నన్నపురాజు నారాయణ రాజులు సంయుక్తంగా మాట్లాడుతూ టీజేఎఫ్ ఆవిర్భావించి నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఆధ్వర్యంలో రజతోత్సవ సంబరాలు నిర్వహించడం గర్వకారణమని,ఈ వేడుకలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి అధిక సంఖ్యలో టిజిఎఫ్ సంఘానికి సంబంధించిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరు జరుగుతుందని తెలిపారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు వీరోచిత పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నారని తెలంగాణ సాధించుకున్న సమయంలో కొంతమంది జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం





అర్పించారని వారిని గుర్తు చేసుకొనడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బందు శ్రీధర్.సదాశివుడు. ఇమ్మడి రాంబాబు. ఎండి అమీర్.వెల్తూరి పూర్ణ రామచందర్. దరవత్ రాజేందర్.కుక్కల కృష్ణ. పెందోట కిషన్ రావు. మహంకాళి వెంకటేశ్వర్లు. గట్టు నాగార్జున.మంద యాకమల్లు.మడిపెద్ది కార్తీక్. పొన్నోజు యశ్వంత్.ఎండి ఏజాస్. రెడ్డబోయిన దిలీప్.ఓరుగంటి సైదులు.

# నిత్యం ప్రజల కోసమే సంజీవ్ నాయక్...!

**-ప్రజా సమస్యలపై తలుపు తడితే నీనున్నా...!**
**-మాట ఇస్తే...పని అయ్యేదాకా...వారి వెంటే..**
**-ఆ నాయకుడే...! సంజీవ్ నాయక్.**







బయ్యారం:మే. 31.(నిజం చెపుతాం)నిత్యం ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవకే తన రాజకీయ జీవితం అంకితం చేసే బిఆర్ఎస్ నాయకుడు సంజీవ్ నాయక్.మాట తప్పని ప్రజా నాయకుడు...మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం,ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు. ఎన్నో మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అజాత శత్రువు ఆయన. అందరినీ కలుపుకుపోయిన..అందరితో కలిసిపోయిన నాయకుడు.సంజీవ్ నాయక్ రాజకీయ జీవితం 2006 లో సర్పంచ్ గా ఎన్నికవడంతో మొదలైంది.2019 టిఆర్ఎస్ పార్టీ తరపున జెడ్పిటీసి గా చివ్వేంలా మండలం నుండి ఎన్నికయ్యారు,2013 సంవత్సరంలో తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ ను స్థాపించారు.ఎల్ఎచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా 2010 నుండి2014 వరకు పని చేశారు.తెలంగాణ ఉద్యమంలో స్వామి గౌడ్, కోదండరాం వంటి ఉద్యమ నాయకులతో పనిచేశారు.ఆ తర్వాత తెలంగాణలో గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం కోసం విశేష కృషి చేశారు.సంజీవ్ నాయక్ పోరాట ఫలితంగా గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు అయ్యాయి. జీ ఓ నెంబర్ 33 ద్వారా గిరిజన సహోదరులకు 10 శాతం రిజర్వేషన్ కోసం కృషి చేసి ప్రభుత్వం ద్వారా ప్రకటన చేపించారు.తెలంగాణలో గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చెయ్యడం కోసం కృషి చేసి సాధించారు.గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా జరిపేందుకు సంజీవ్ నాయక్ కృషి చేశారు.ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మాజీ ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర్ రావు సహాయ సహకారాలతో సాధించారు.ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పాత నల్గొండ జిల్లాలో ముందు వరుసలో నిలబడి ఉద్యమించారు.ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన ఆయన తన పనితీరుతో సీఎం కేసీఆర్ ప్రశంసలు అందుకున్నారు.ఆయన నడక మంచి వైపు%ఔ%ఆయన ఓర్పు మార్పు వైపు%ఔ%ఆయన తపన ప్రజల కోసం. నీతి–నిజాయితీ ఆయన బలం. మంచితనం, మానవత్వం ఆయన బలగం. ఇచ్చిన మాట కోసం మాట తప్పని నాయకుడు.. పేద ప్రజల గుండె చప్పుడు..న్యాయం కోసం, నిజం కోసం, మంచి కోసం జీవితమంతా నిక్కచ్చి పోరాడే నాయకుడు.రాజకీయాల్లో చురుకుగా ఉంటు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండేవారు.తన చివరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసమే కృషి చేసే నాయకుడు సంజీవ్ నాయక్.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కోసం విద్యార్థుల దరఖాస్తు స్వీకరణ

మహబూబాబాద్ మే 31 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తాం న్యూస్)
జిల్లా కలెక్టర్ ( షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ)
మహబూబాబాద్,2025 - 26 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పథకం కింద ఒకటో తరగతి మరియు ఐదో తరగతిలో ప్రవేశమునకు కల్పించుటకు గాను జిల్లాలకు ఒకటవ తరగతికి (47 )సీట్లు మరియు ఐదో తరగతికి (50) సీట్లు కేటాయించబడినవి కావున షెడ్యూల్ కులమునకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తేదీ :02. 06. 2025 నుండి 16.06. 2025 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోనగలరు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్ /మున్సిపల్ బోర్డ్ / తాసిల్దార్ గారి ద్వారా జారీ చేయబడినది అంగీకరించబడును

విద్యార్థుల వయసు:1) ఒకటవ తరగతికి తేదీ: 01.09.2019 నుండి 31. 08. 2020 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులు)

2) ఐదవ తరగతికి తేదీ:01.09.2015 నుండి31.08.2016 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులు)

గమనిక : ఒక కుటుంబంలో ఒక విద్యార్థిని విద్యార్థికి మాత్రమే ఈ పథకము క్రింద అరువులు.

( ఒక కుటుంబంలో ఒక విద్యార్థి విద్యార్థిని ఈ స్కీం క్రింద చదివినచో ఇంకొకరికి అప్లై చేయకూడదు )

దరఖాస్తు చేసుకొనుటకు కావలసిన పత్రములు

1) ఆధార్ కార్డ్
2) ఒరిజినల్ ఆలయ సర్టిఫికెట్ గ్రామీణ ప్రాంతం వారికి రూపాయలు 1,50,000 పట్టణ ప్రాంతం వారికి 2,00,000.రూపాయలు మించకూడదు.
3) కులం ధ్రువీకరణ పత్రము.
4) రేషన్ కార్డు.
5) స్టడీ ధ్రువీకరణ పత్రము
6) నివాస ధ్రువీకరణ పత్రము
7) అనాథ పిల్లలు అయినచో తల్లిదండ్రుల మరణ వివరములు (సంబంధిత పత్రములు చతపరచవలెను)
8) జోగిని వెట్టి చాకిరి పిల్లలు అయినచో ధ్రువీకరణ పత్రము ప్రొసీడింగ్ నెంబరు జతపరచవలెను.

దరఖాస్తు ఫారంల కొరకు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండు అంతస్తు (రూమ్ నెంబర్ 17 )నందు సంప్రదించగలరు

# ఏజెన్సీ ఏరియా లోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని పొంగులేటికి వినతిపత్రం.

గార్ల, మే 31, నిజం న్యూస్: - ఏజెన్సీ ఏరియా, ట్రైబల్ ఏరియా కలిగిన అనేక సంవత్సరంలో నుండి ప్రధాన సమస్యలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్న రాంపురం పాకాల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి వందల మంది ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని,మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేస్తూ గార్ల బయ్యారం డోర్నకల్ కామేపల్లి ప్రాంతాల రైతులకు వ్యవసాయానికి నీటి సౌకర్యం కల్పించాలని,యువతకు క్రీడ స్థలాల, సౌకర్యాలు కల్పించాలని, తదితర ప్రధాన సమస్యలపై రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల కాంగ్రెస్ పార్టీ అధినేత, వడ్లమూడి దుర్గాప్రసాద్, అంజి ఎంపీపీ వెంకట్ లాల్ ఆధ్వర్యంలో, రైతు సోదరులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయంలో మంత్రి వర్యులు శ్రీనివాస్ రెడ్డి స్పందించిగార్ల మండలం అంటే తనకు వ్యక్తిగతంగా అభిమానం ఉన్నదని, చేస్తానని హామీ ఇచ్చినట్లు త్వరలో పరిష్కారం కొరకు కృషి



చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ అవకతవకలపై మద్దివంచ గ్రామస్తులు ఆగ్రహం

గార్ల, మే 31, నిజం న్యూస్: - గార్ల మండలం మద్దివంచ గ్రామ పంచాయితీ లో ఉపాధి హామీ పథకం లో సుమారు ఆరు నుండి పది లక్షల రూపాయలు అవకతవకలు జలగాయని గతంలో స్థానిక ఎండిఓ కు వినతిపత్రం ప్రజలు అందజేశారు. ఉపాది హామి పనులు చేసిన వాల్లకి కాకుండా పని చేయని వారికి వేల రూపాయల నుండి లక్ష రూపాయలకు పైబడి ఎకౌంట్ లలో పడ్డట్టు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అనంతరం మే 31న న్యాయ విచారణ జరిపించాలని గ్రామస్తులందరు ఎంపీడీవో మంగమ్మ విచారణ నిమిత్తం రాగ మద్దివంచ గ్రామంలో గ్రామస్తులందరూ ఆగ్రహం వెలదీస్తూ వెంటనే న్యాయ విచారణ జరిపించి అట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తూ గోరావ్ చేశారు.

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు



బాపట్ల( నిజం చెపుతాం )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘం లోని 9వవార్డు చిల్లర గొల్లపాలెం నందు జరిగినది. గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మ్యాజిస్ట్రేట్ వారైనా శ్రీ.జె. వెంకట మురళి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారిణి శ్రీమతి. పి. గ్లోరియా , డి.అర్.డి.ఏ.ప్రాజెక్ట్ అధికారి శ్రీ.శ్రీనివాస రావు గారు,మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహసిల్దారు శ్రీమతి.షేక్. సలీమా మరియు ఇతర ఉన్నతాధికారు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్



కాకినాడ, మే 31 ( నిజం ప్రతినిధి):జిల్లాలో రక్తం యొక్క కొరతను నివారించడానికి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రామారావు పేట లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరసింహా నాయక్ మరియు డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్ డాక్టర్ ఆర్ రమేష్ ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంపులో డి ఎం హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పని చేసే సిబ్బంది, ఐ సి టి సి మరియు ఏ ఆర్ టి సిబ్బంది , స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరసింహ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛంద రక్తదానం చేయాలని తద్వారా ఆపదలో ఉన్న వ్యక్తుల ప్రాణాన్ని కాపాడవచ్చు . రక్తదానం చేయడం వలన ఎటువంటి ఇబ్బంది, అనారోగ్యము కలగవు.పైగా రక్తదానం వలన మానసిక ఆనందంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. డిస్ట్రిక్ట్ లేప్రోసి ఎయిడ్స్ మరియు టీ బి ఆఫీసర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం ద్వారా సమాజంలో రక్త కొరతను నివారించవచ్చు అని తెలిపారు సిబ్బందితోపాటు మెడికల్ ఆఫీసర్లు కూడా రక్తదానం చేయడం జరిగింది.

# ఐపీఎల్ మ్యాచ్ల వీక్షణకు ప్రత్యేక స్క్రీన్లతో ఏర్పాట్లు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 31: –ఐపీఎల్ మ్యాచ్ల కోసం క్రికెట్ ప్రేక్షకులకు ప్రత్యేక స్క్రీన్లతో ఏర్పాట్లను చేసినట్లు బీసీసీఐ ఆపరేషన్ మేనేజర్ ఆల్విన్ గైక్వాడ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ మూర్తిలు తెలిపారు. శనివారం ఈ మ్యాచ్లకు సంబంధించి స్క్రీన్పై వీక్షించే ప్రేక్షకుల నిమిత్తం కాకినాడలోని కాస్మోపాలిటన్ క్లబ్లో వారు విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా గైక్వాడ్, లక్ష్మణమూర్తిలు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఐపీఎల్ క్వాలిఫై, ఫైనల్ మ్యాచ్ల వీక్షణ కోసం కాకినాడలోని ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో పెద్ద స్క్రీన్లతో ఏర్పాటు చేశామన్నారు. జూన్ 1వ తేదీన పంజాబ్, ముంబై జట్ల జరిగే క్వాలిఫై మ్యాచ్తో పాటు మూడో తేదీన జరిగే ఫైనల్ కోసం ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఐపీఎల్ మ్యాచ్లు ఎంతో ప్రాచుర్యం పొందాయని అందులో భాగంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కృషితో ఈ స్టేడియంలో ప్రచార వేడుకలను స్క్రీన్లపై ఏర్పాటు చేశామన్నారు. ఎంపీ సానా క్రీడాభివృద్ధి చేస్తున్నారని కాకినాడలో స్టేడియం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని అలాగే ప్రతిభగల యువతకు నైపుణ్యాభివృద్ధికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారని లక్షణ మూర్తి తెలిపారు. జూన్ 1, 3వ తేదీన జరిగే మ్యాచులు సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమవుతాయని గైక్వాడ్, లక్ష్మణ మూర్తిలు తెలిపారు. అనంతరం జెర్సీని వారు ప్రారంభించారు.

# ఆక్రమణలతో కుంచుకు పోతున్న రహదారులు

**- రహదారులపై చిరు వ్యాపారస్తుల జోరు**
**- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు**
**- కన్నెత్తి చూడని పోలీస్ శాఖ**

మచిలీపట్నం, మే 31,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోఅధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది.చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు నిమ్మకు నీరెత్తినట్లు వుంటున్నాయి.ప్రభుత్వ శాఖల అలసత్వం ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తోంది.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం అయిన మచిలీపట్నంలో ప్రధాన రహదారులు ఆక్రమణలకు గురవుతున్నాయి.ఇది చూడటానికి చిన్న సమస్యలాగ కనపడుతున్నా ప్రజలకు మాత్రం పెద్ద సమస్యలాగ మారింది.పట్టణంలో జిల్లా పరిషత్ సెంటర్ నుండి చింత చెట్టు సెంటర్ వరకు ప్రధాన రహదారి ఉంది.దాదాపు ఈ రోడ్డు మూడు కిలోమీటర్లు వుంటుంది. ఒక విధంగా పట్టణంలోనే చాలా ముఖ్యమైన రోడ్డు.ఈ రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు ఉదయం నుండి రాత్రి వరకు తమ తమ వ్యాపారాలు చేసుకుంటూ ఉంటారు.ఇది పెద్ద సమస్యకాదు.సమస్య ఎక్కడంటే రోడ్డు మార్జిన్ వరకు చొచ్చుకు వచ్చి మరీ తమ వ్యాపారాలను చేసుకుంటున్నారు.దీని కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ముఖ్యంగా రైతు బజారుకు ఇరువైపులా చిరు వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో వున్నారు.ఉదయం 6 గంటలనుంచి కూరగాయలు అమ్ముకునే వారు పెద్దసంఖ్యలో వచ్చి రైతుబజారు వద్ద కు వచ్చి తమ వ్యాపారాలు సాగిస్తున్నారు.రైతు బజారుకు వచ్చే ప్రజలకు ఇది పెద్ద తల నొప్పిగా మారింది.రైతు బజారు ప్రధాన గేటు ముందు కూడా లోపలకు వెళ్లేందుకు వీలు లేని విధంగా బుట్టలు,తట్టలు పెట్టీ వ్యాపారులు తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు.వచ్చేవారికి,వెళ్ళే వారికి ఇబ్బంది కలిగే విధంగా ఉన్న కూడా అటు రైతు బజారు సిబ్బంది,ఇటు మున్సిపల్ అధికారులు,పోలీస్ సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోవటం లేదనీ ప్రజలు ఆరోపిస్తున్నారు.రైతుబజారుకు సమీపంలో రోడ్డు మార్జిన్లు కూడా ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్నారు.ఇక్కడ ఉదయం పూట చాలా ట్రాఫిక్ ఉంటుంది.అలాగే మున్సిపల్ కార్యాలయం దగ్గర నుండి కోనేరు సెంటర్ మధ్యలో ఉదయం పూట పెద్ద సంఖ్యలో పూల వ్యాపారస్తులు,కూరగాయలు అమ్మేవాళ్ళు వుంటారు.వీళ్ళు రోడ్డు పైకి వచ్చి వ్యాపారాలు సాగిస్తుంటారు.వీరితో పాటు తోపుడు బళ్ళ వ్యాపారులకు కొదవ లేదు.ఇక్కడ ఎప్పుడూ చూసినా ట్రాఫిక్ సమస్యే.ప్రజలు నానా అవస్థలు పడాల్సిందే.ఏదో అప్పుడప్పుడు మాత్రం పోలీసుల హడావుడి తప్పితే పెద్దగా నియంత్రణ వుండదు అని ప్రజలు విమర్శిస్తున్నారు.అలాగే కోనేరు సెంటర్ నుండి చింత చెట్టు సెంటర్ వరకు కూడా ఇదే సమస్య వుంటోంది.బృందావన్ థియేటర్ వద్ద సాయంత్రం పూట పెద్ద సంఖ్యలో కూరగాయల అమ్మకాలు సాగుతాయి.వ్యాపారులు రోడ్డు పైకి వచ్చి వ్యాపారాలు సాగిస్తున్నారనీ ప్రజలు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా రాజుపేట నుండి చింత చెట్టు వరకు చిరు వ్యాపారులు రోడ్డు వెంబడి వ్యాపారాలు సాగిస్తున్నారు.కాక పోతే ఇక్కడ గుడ్డిలో మెల్ల అన్నట్లు ట్రాఫిక్ పెద్దగా వుండదు.ఈ మధ్యకాలంలో పట్టణంలో కార్పొరేషన్ అధికారులు రోడ్ల వెంబడి వున్న బడ్డీ కోట్లను,ఆక్రమణలను తొలగించారు.ప్రజలు సైతం హర్షించారు కూడా.కానీ అది మూడునాళ్ళ ముచ్చటగా మారిందని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇందులో నిజం



లేకపోలేదు.ఆక్రమణల తొలగింపు పెద్ద హడావుడి చేశారు.ఈ ఆక్రమణల తొలగింపుతో ట్రాఫిక్ సమస్య తీరు తుంది అని ప్రజలు కాస్త సంతోషించారు.ఈ సంతోషం కూడా కొద్దిరోజుల మాత్రమే అని ప్రజలకు తరువాత అర్ధ మయ్యింది.బడ్డీ కోట్లు తొలగించిన ఉపయోగం ఏముందని ప్రజలు పెదవి విరుస్తున్నారు.యధా ప్రకారం చిరువ్యాపారస్తులు తోపుడు బల్లు పెట్టుకొని తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.రోడ్ల అంచులు వరకు వచ్చి వ్యాపారాలు సాగిస్తున్నారు.దీని వల్ల ఉపయోగం ఏముందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అటు కార్పొరేషన్ అధికారులు కానీ,ఇటు పోలీస్ శాఖ కానీ వీరిని నియంత్రించ లేక పోతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దశాబ్దాల తరబడి ఇదే తంతు సాగుతోందని మండి పడుతున్నారు.ఈ విషయంలో పోలీస్ శాఖ, కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడుతున్న 7మంది అరెస్టు

**- కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**
**- 91లక్షలనగదు స్వాధీనం 7 మొబైల్ ఫోన్లు సీజ్ చేసిన ... ఆదోని ఒకటవ పట్టణ పోలీసులు**

ఆదోని మే 31 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) జిల్లా ఎస్పీ నేర సమీక్ష సమావేశంలో బాగంగా చాలామంది యువకులు క్రికెట్ బెట్టింగ్ ను ఆన్ లైన్ లో ఆడుతూ, బెట్టింగ్ కు వ్యసనపరులుగా మారి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చలేకఇంట్లో తల్లితండ్రులకు చెప్పుకోలేక , తమ భవిష్యత్తు పై వారి తల్లి తండ్రులు పెట్టుకున్న ఆశలను అడియాశలు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుచున్నాయని బెట్టింగ్ ను ఎలాగైనా అరికట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు, ఆదోని డిఎస్పి . హేమలత సూచనల మేరకు ఆదోని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన కె. శ్రీ రామ్ మరియు స్టేషన్ సిబ్బందికి రాబడిన సమాచారము మేరకు 18.05.2025 వ తేదీన సాయంత్రం 03.30 గంటలకు వాల్మీకి నగర్ లోని వాల్మీకి గుడికి ఎదురుగా మొబైల్ ఫోన్ లలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేసి ఎస్.ఆర్.నాగరాజును అదుపులోనికి తీసుకోగా మిగిలిన ముద్దాయిలు పారిపోయారని వారి నుండీ 50,000 వేల రూపాయలను స్వాదీన పరచుకుని 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని 79/2025 %బ/o 318(4),61(2),111,112(2) తీ/ష% 3 (5) బి ఎన్ ఎస్ సెక్షన్ 9(1) ఏపీ గ్యాంబ్లింగ్ కేసు నమోదు చేయడమైనదని. సాంకేతికత ఆధారంగా దొరికిన సమాచారం మేరకు సిఐ కె శ్రీరామ్ మరియు సిబ్బంది కలిసి కర్నూలు, హైదరాబాదు, ఒంగోలు,చిలకలూరు పేట, బెంగళూరు సిటిలలో తిరిగిచివరకు 30.05.2025వ తేదీన మద్యాహ్నం 11.30 గంటలకు ఆదోని టౌన్ లోని ఎల్లమ్మ కొండ లోని మర్రి చెట్టు దగ్గర 7 మంది క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 07 మొబైల్ ఫోన్ లు మరియు నగదు 91,00,000 లక్షల రూపాయలను స్వాదీనపరచుకోవడమైనదని. అదుపులోనికి తీసుకోబడిన ముద్దాయి ల వివరాలు :–1. మసీదుపుర ఇస్మాయిల్ ఏ ఇస్మాయిల్, వయసు 44 సం .లు, తండ్రి. నజీర్ అహమ్మద్, మసీదుపుర, ఆదోని టౌన్ 2. బోయ మహానంది వయసు 55 సం .లు, తండ్రి పేరు రామన్న, బోయగేరి, ఆదోని టౌన్

3. బోయ రమేశ్, వయసు 26 సం .లు, తండ్రి పేరు బోయ మహానంది, మరాటి వీధి, ఆదోని టౌన్. 4. రాజేష్, వయసు 38 సం .లు, తండ్రి పేరు ఎస్. సంజీవ రెడ్డి, గౌరిబిధనూర్, చిక్కబళ్లాపూర్, కర్ణాటక, ప్రస్తుత నివాసము పురువంకర, యలహంక, మదర్ డైరీ, బెంగళూరు సిటి.
5. చుండి శ్రీనివాస రావు ఏ నాయుడు, వయసు 48 సం .లు, తండ్రి పేరు %ాఛ్వ% శ్రీరాములు, ఎద్దులూరిపాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ఒంగోల్ జిల్లా, ప్రస్తుతం నివాసం మంగమూరు రోడ్, ఒంగోల్ టౌన్.
6. అడ్డాల కల్యాణ్, వయసు 33 సం, తండ్రి పుల్లయ్య, సత్యనారాయణపురం, ఒంగోల్ టౌన్,
7. రఘు ఆచారిఅయిజ, ప్రస్తుతం హైదరాబాద్.

వీరు క్రింద క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ను వాడుతున్నారని
1.నేషనల్ ఎక్స్ఛేంజ్ 9




2.రాధే ఎక్స్ఛేంజ్ ,
3.వజ్రా ఎక్స్ఛేంజ్,
4.నేషనల్ 777,
5.మోర్ ఎక్స్ఛేంజ్ తెలిపారు

ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి సాంకేతికత సహాయంతో క్రికెట్ బుకీలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరచిన ఆదోని డిఎస్పీ హేమలతను , వన్ టౌన్ సిఐ శ్రీరామ్ , ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మునిస్వామి, రంగస్వామి, ఏకవీర, ఫక్కీరప్ప, హుస్సేన్ భాషాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# బిజెపి విభజన రాజకీయాలను తిప్పి కొట్టండి...

**- సీపీఐ వందేళ్ళ ఘన చరిత్ర ను ప్రజలకు వివరించండి..**
**- సిపిఐ జట్ల శాఖ బహిరంగ సభలో అక్కినేని వనజ..**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నిజం బ్యూరో మే 31 :–దేశ%శీ% లో ప్రస్తుత రాజకీయాలు చాలా క్లిష్టంగా ఉన్నాయని ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజన రాజకీయాలు పాల్పడుతుందని ఈ దుష్టత వ్యూహాలను పార్టీ శ్రేణులు త్రిప్పు కొట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక మున్సిపల్ స్టేడియం వద్ద జట్ల సంఘం శాఖ మహాసభ సంఘము అధ్యక్షులు కుండ్రపు రాంబాబు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి వలన దేశ ప్రాదేశిక సమగ్రతకు తీవ్రమైన ముప్పు కలుగుతుందని ప్రజాస్వామ్యం శాంతి సామాజిక న్యాయాన్ని కాపాడుకోవలసిన అవసరం నేటి ప్రజానీకానికి ఉందని ఆమె అన్నారు. సిపిఐ శతవసంతాల కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎర్రజెండా దళిత బడుగు బలహీన మైనార్టీ వర్గాల అభ్యున్నత కోసం రైతులు కార్మిక వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసిందని ఆమె అన్నారు. సీపీఐ భూస్వామ్య కంబంధ హస్తాల్లో చిక్కుకున్న లక్షలాది మంది పేద కుటుంబాలకు విముక్తి కలిగించిందని భూ పోరాటం ద్వారా లక్షలాది ఎకరాలను పంపిణీ చేసిన ఘనత సీపీఐ కు దక్కుతుందని ఆమె అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో పోలీసులు దమన కాండ సాగిస్తున్నారని







ఆరోపించారు దండకారణ్యం లో ఖరీదు చేస్తున్న సహజ వనరులను అక్రమంగా స్వాధీనం చేసుకుని అక్రమంగా తరలించాడనకి అడ్డుగా ఉన్న ఆదివాసులను మావోయిస్టుల పేరుతో అమానుషంగా కాల్చివేస్తున్నారని ఆరోపించారు పట్టణాల్లో రెండు 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు, నిర్మాణానికి 5 లక్షలు సహాయం సూపర్ సిక్స్ పథకాల అమలుకై జూన్ 2న రాష్ట్రవ్యాప్త తహసీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళన ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు గత ఎన్నికల ముందు ఇండ్లు నిర్మిస్తాం రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని వనజ ఆరోపించారు. దశాబ్దాల తరబడి పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కోసం అధికారులు అధికార పార్టీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం దక్కడం లేదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 32 లక్షల మంది ఇంటి స్థలం పొందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నప్పటికీ కట్టుకొని వారికి ప్రస్తుత ప్రభుత్వంలో స్థలము నిర్మాణవేయాన్ని పెంచి నిర్మాణ దశలో ఉన్న వారికి అదనపు సహాయాన్ని పెంచి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు.జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు ఇంకా ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, నగర కార్యదర్శి వి కొండలరావు, సహాయ కార్యదర్శి సప్ప రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి లావణ్య, చింతలపూడి సునీల్, పి త్రిమూర్తులు , జట్ల సంఘము అధికారబడి అప్పలనాయుడు, నల్ల రామారావు, వెంకటరావు, తాడితోట కార్యదర్శి వానపల్లి సూర్యనారాయణ, టోన్ కార్యవర్గ సభ్యులు టి నాగేశ్వరరావు, జట్ల సంఘం నాయకులు సత్యనారాయణ గురు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం






కాకినాడ, మే 31 ( నిజం ప్రతినిధి )శ్రీయుత కమిషనర్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల అనుసారంగా కాకినాడ జిల్లా నందు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నరసింహ నాయక్ గారు మాట్లాడుతు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పొగ ఉత్పత్తులు వాడడం వలన ఊపిరితిత్తులు నోటి క్యాన్సర్, క్షయ, పొగాకులో ప్రాణాంతకమైన నికోటిన్ పదార్థం ఉంటుంది, పొగాకు వాడటం వల్ల మనదేశంలో ఏటా పది లక్షల మంది మరణిస్తున్నారు, బహిరంగ ప్రదేశాల్లో పొగాకు సేవించడం చట్టరిత్యా నేరం, ప్రభుత్వ ఆఫీస్లు మరియు స్కూల్ ఆవరణలో 100 మీటర్లు దూరంలో ఎటువంటి పొగ ఉత్పత్తులను , వారిపై తగిన చర్యలు తీసుకునబడును,ఈ కార్యక్రమంలో ఎన్సీడి, ఆర్బిఎస్కె పిఓ డా. అరుణ, గారు మరియు లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ ఆర్ రమేష్, డా. సుబ్బారాజు, ఫైలేరియా ఆఫీసర్ డాక్టర్ విల్సన్ గారు మరియు విలేజ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ %ఎ% ఆశ లు, ఎన్సీడి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ, మే 31 (నిజం ప్రతినిధి)సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహ రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 36 యూనిట్లకు సుమారుగా రూ.1 కోటి 28 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిదని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. శనివారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ తన క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. సింగల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాసక కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు, క్లస్టర్ డెవలప్మెంట్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. పరిశ్రమలు, ఫ్యాక్టర్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 386 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 333 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, మిగతా 53 దరఖాస్తులు వివిధ శాఖల వద్ద పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నిటిపైన నిర్దిష్ట గడువు లోపు తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 36 యూనిట్లకు సుమారుగా రూ.1 కోటి 28 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ద్వారా జిల్లాలో అర్హత కలిగిన క్లస్టర్ లు త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా సూక్ష్మ, చిన్న పరిశ్రమల క్లస్టర్ అభివృద్ధి పథకం (ఎంఎస్ఈసీడీపీ) కింద జిల్లాలో ప్రతిపాదించిన మామిడి జెల్లీ క్లస్టరు ప్రతిపాదనలను జూన్ నెలాఖరు నాటికి సమర్పించాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అన్నీ శాఖలు తమ నుండి సేవలు పొందిన లబ్దిదారులను సంప్రదించి సర్వే జరుగు సమయములో సంతృప్తికరమైన అభిప్రాయాలు తెలియజేయడంలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం



సీహెచ్.గణపతి, ఏడీ ఎస్.విజయ్ కుమార్, రవాణా శాఖా అధికారి జివి.శివ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ డి. రాధ కృష్ణ , ఎల్డీఎమ్ సిఎచ్ఎస్వి ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక, సాంఘిక సంక్షేమ శాఖ ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది విజయ్ కుమార్, సందీప్, సురేష్ మరియు వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట...

**- కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 31 :-ప్రతి అవ్వా తాతకు ఇంటి దగ్గరకే రూ.4 వేల పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు పంపించి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి అన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకునిమాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్,టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి నియోజక వర్గంలోని వలసపాకల,వాకలపూడి, గైగోలుపాడు, పి.వెంకటాపురం, రమణయ్య పేట తదితర గ్రామాల్లో టిడిపి శ్రేణులతో కలిసి పింఛనుదారులకు పింఛను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉ ఒదన్నారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల కష్టాలను, వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు ఒక ప్రధాన సంక్షేమం గా ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు



ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛను ప్రతినెల లబ్ధిదారులకు అందిస్తున్నారని, జూన్ 1ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వం దన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తోన్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో 'స్పౌజ్ కేటగిరీ పింఛన్లు' పేరిట పింఛను పొందుతున్న వ్యక్తి చనిపోతే అతని భార్యకు స్పౌజ్ కేటగిరీ కింద మరుసటి నెల నుంచే పింఛన్ కూటమి ప్రభుత్వం ఇస్తుందని,వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత, ఒంటరి మహిళ, సంప్రదాయ చెప్పులు కుట్టేవారు, ట్రాన్స్ జెండర్స్,డప్పు కళాకారులకు,కళాకారులకు గతంలో



3వేలు ఇచ్చేవారన్నారు.దానికి అదనంగా వెయ్యి పెంచి 4వేల రూపాయలు అందిస్తున్నామని ,దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులు కు గతంలో 3వేలు ఇచ్చే వారని దానిని 6వేల కు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాతపూడి రామకృష్ణ,ఏడుకొండలు, చల్మజి, సూరిబాబు,వీరబాబు, పాలిక సతీష్,సీతారామయ్య, బుంగా సింహాద్రి, పంపన కన్నా రావు, మహేష్,బొజ్జా సాంబ శివరావు,శివ,సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బత్తుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైన శ్రీ లక్ష్మీనరసింహ కోరుకొండ ప్రెస్ క్లబ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం నిజం బ్యూరో( రామరాజు) మే 31 :- కోరుకొండ లో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహ కోరుకొండ ప్రెస్ క్లబ్ ప్రారంభమైనది. ఈ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముందుగా వారందరికీ శుభాకంక్షాలు తెలిపారు.



అనంతరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు పరితపించేవారు పాత్రికేయులు అని కొనియాడారు. ఈ రోజు ప్రారంభమైన ఈ ప్రెస్ క్లబ్ కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు తన వంతు విరాళంగా లక్ష రూపాయలు ప్రకటించారు. ఎన్నో ఏళ్ళగా పాత్రికేయులు ఏలాంటి పథకాలకు నోచుకోలేదని, త్వరలోనే ఈ కూటమి ప్రభుత్వంలో పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ కోసం ప్రత్యేకం గా ఒక స్థలం మరియు పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కూడా ఇచ్చేందుకు కృషి చేస్తామని ఈ సందర్భముగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వనమాడి కొండబాబు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 31 :-రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందనడానికి ప్రస్తుతం ఇస్తోన్న ఫెన్షన్లు ఒక నిదర్శనమని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం సందర్భంగా ఒక రోజు ముందుగానే లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా పెన్షన్ నగదు అందజేస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక 15 వ డివిజన్ ఏటిమొగ నందు నిర్వహించిన కార్యక్రమంలో కొండబాబు పాల్గొని లబ్దిదారులకు ఫెన్షన్ల నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగిస్తుంద, కూటమి నాయకులు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి నెలా ఒకటవ తేదీనే లబ్దిదారులకు ఫెన్షన్లు పంపిణీ చేసేందుకు కృషిచేస్తున్నారని, ఈసారి ఒక రోజు



ముందుగానే ఫెన్షన్ మొత్తాలను అందజేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, త్వరలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కేవలం ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజల మనసులలో కూటమి ప్రభుత్వం



సుస్థిర స్థానాన్ని స్థిరం చేసుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అరదాడి శివ, వనమాడి ధర్మారావు, అంగాడి దుర్గారావు, పినపోతు జీవరత్నం, పట్టా ధనలక్ష్మి, ఓలేటి పాండురంగ, కామాడి సుబ్బారావు, కర్రి రాజారావు, సేరు శ్రీను, అప్పారావు, వనమాడి సత్యనారాయణ, నరసింహమూర్తి, బలసాడి శ్రీను, పినపోతు దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అన్నపూర్ణాదేవి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వేణుగోపాల చారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 31 (నిజం చెప్తుతాం)రామంతాపూర్ హోమియోపతి హాస్పిటల్ లో ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ పార్మర్ యూనియన్ మినిస్టర్ డాక్టర్ వేణుగోపాలచారి హాజరయ్యారు, అన్నపూర్ణ దేవి పది సంవత్సరాలు గా వైద్య అధికారిగా 5 సంవత్సరరాలుగా సీనియర్ మెడికల్ ఆఫీసురుగా విషిష్ట సేవలు అంధిచినా అన్నపూర్ణ దేవికి ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ ఒక రాజకీయరంగం తప్ప అన్ని రంగాల్లో పదవి విరమణ ఉంటుందని ప్రభుత్వం వీరి సేవలను వినియోగించుకోవాలని రాబోయే రోజుల్లో పెండింగ్ లో ఉన్న గ్రావిటీ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గత ప్రభుత్వం లో పెండింగ్లో ఉన్న బకాయిలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ ప్రభుత్వం ఫ్రెండ్లీ ఉద్యోగ ప్రభుత్వమని 370 ద్వారా భార్య భర్త ఒకే దగ్గర ఉద్యగం ఉండే విధంగా కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు

# యోగాంధ్రవేడుకలు ఘనంగా జరిగాయి..

కాకినాడ, మే 31 (నిజం ప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లాలో యోగాంధ్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదేశాలు మేరకు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యర్యంలో మూడు లైట్ల జంక్షన్ యోగా రోడ్డులో సామూహిక యోగాసనాలు సాధన కార్యక్రమం నిర్వహించారు.పిఠాపురం యోగాంధ్ర ర్యాలీ, మానవహారం చేయడం జరిగింది.కాకినాడ లో జర్నలిస్టులకు యోగా శిక్షణ కార్యక్రమం ఆరవ రోజు విజయవంతంగా సాగింది.జిల్లాలోని అన్ని మండలాలలో సిబ్బందికి యోగా శిక్షణా కార్యక్రమాలు విరివిగా కొనసాగుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతతకు, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో దోహదపడుతుందని పలువురు యోగా గురువులు పేర్కొన్నారు. నిత్యం విధుల్లో ఒత్తిడికి లోనయ్యే సిబ్బందికి యోగా ఎంతగానో ఉపయోగ పడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో యోగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందని, ప్రపంచవ్యాప్తంగా యోగాను గుర్తించి ఆచరిస్తున్నారు.యోగా సాధన ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనం కలిగించి, ప్రతి ఒక్కరూ మానసికంగా, భౌతికంగా దృఢత్వం కలిగి ఉ ఒడటానికి సహాయపడుతుందికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి జిల్లా కలెక్టర్ గారి యొక్క




ఆదేశాలపై జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందిజిల్లా ప్రజలు మరియు యువత ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములు అయ్యారు ఈ కార్యక్రమంలో పలువురు యోగ గురువులు, వివిధ శాఖల సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు అండగా తెలంగాణ జాగృతి ఉంటుంది

తెలంగాణ జాగృతి సంస్థ ఆవిర్భావం, ప్రస్థానం గురించి కవిత వివరిస్తూ, "కేసీఆర్ గారు, ఆచార్య జయశంకర్ సార్‌ల స్ఫూర్తితో తెలంగాణ జాగృతి ఏర్పడింది. ఈ సంస్థను ప్రారంభించి నేటికి 18 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇన్నాళ్లూ అశోక్‌నగర్‌లోని కార్యాలయం నుంచి కార్యకలాపాలు నిర్వహించాం. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే మా కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ ప్రయాణంలో ఎంతోమంది ఆశీస్సులు మాకు లభించాయి. మేం చేసిన అనేక ఉద్యమాల ఫలితంగా ఎన్నో జీవోలు కూడా వచ్చాయి" అని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత విమర్శలు గుప్పించారు. "గత పదేళ్ల కేసీఆర్ పాలనకు,ఇప్పటి కాంగ్రెస్ పాలనకు చాలా తేడా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం జూన్ 2న జరగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా ఆయన 'జై తెలంగాణ' నినాదం చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 'రాజీవ్ యువ వికాసం' పథకం పేరుపైనా ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. "జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు? రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం? తెలంగాణ యువ వికాసం అని పేరు పెట్టాలి" అని ఆమె వ్యాఖ్యానించారుబీజేపీ లక్ష్యంగా కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీ బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని, పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించేలోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా తమ పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.కేసీఆర్‌కు తాము అండగా ఉంటామని కవిత స్పష్టం చేశారు. "కేసీఆర్ గారికి తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ రెండు కళ్లలాంటివి. ఆయనపై ఈగ వాలినా మేం సహించం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే అది యావత్ తెలంగాణ ప్రజానీకానికి నోటీసులు ఇచ్చినట్లే. తెలంగాణ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు. తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్" అని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కమిషన్ కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ మహాధర్నాలో నోటీసుల వెనుక ఉన్న కుట్రను ప్రజలకు వివరిస్తామని తెలిపారు.

## దేశంలో 3,395 కరోనా కేసులు..

శనివారం నాటికి దేశంలో మొత్తం 3,395 యాక్టివ్ కరోనా కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 685 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. ఇదే సమయంలో ఢిల్లీ, కేరళ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మొత్తం నలుగురు వ్యక్తులు మరణించినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మే 22న దేశంలో 257 యాక్టివ్ కేసులు ఉండగా, ఆ సంఖ్య మే 26 నాటికి 1,010కి చేరింది. ఇప్పుడు ఆ సంఖ్య మరింత పెరిగి 3,395కి చేరుకుంది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా నమోదైన యాక్టివ్ కేసుల్లో కేరళలో అత్యధికంగా 1,336 కేసులు ఉన్నాయి. ఆ తర్వాత మహారాష్ట్రలో 467, ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 234, పశ్చిమ బెంగాల్‌లో 205, తమిళనాడులో 185, ఉత్తరప్రదేశ్‌లో 117 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి.ఈ పరిణామాల నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహల్ ఇదివరకే కీలక విషయాలు వెల్లడించారు. దేశంలోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాల నుంచి సేకరించిన నమూనాల జన్యు క్రమాన్ని విశ్లేషించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం కేసుల పెరుగుదలకు కారణమవుతున్న వేరియంట్లు ఒమిక్రాన్ ఉపరకాలేనని, ఇవి అంత తీవ్రమైనవి కావని ఆయన స్పష్టం చేశారు. %బాఫీ.7, శఫీ+, జీచీ.1, చీదీ%.1.8.1 అనే నాలుగు ఒమిక్రాన్ ఉపరకాలు కనుగొన్నామని, వీటిలో మొదటి మూడు రకాలు ఎక్కువ కేసుల్లో కనిపిస్తున్నాయని ఆయన వివరించారు.

## పహల్గామ్ దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులే కాకుండా, వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారతీయ మహిళల శక్తిసామర్థ్యాలను ప్రపంచమంతా చూసిందని ఆయన గుర్తుచేశారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం, భారత సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ దాడులు జరిపినప్పుడు, అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని బీఎస్ఎఫ్ మహిళా బృందం అఖ్నూర్‌లోని ఫార్వర్డ్ పోస్టుల వద్ద మూడు రోజుల పాటు వీరోచితంగా పోరాడిందని ప్రధాని కొనియాడారు.'మన సంప్రదాయంలో 'సిందూర్' 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గామ్‌లో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే చూడలేదు, మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయం" అని వ్యాఖ్యానించారు.

## కవిత వ్యవహారం ఓ ఫ్యామిలీ డ్రామా

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చుట్టూ జరుగుతున్న పరిణామాలు కేవలం కుటుంబ నాటకమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణలో "కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్" పేరుతో ఒక నాటకం నడుస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం "చార్‌పత్తా ఆట" సాగుతోందని, ఈ "కల్వకుంట్ల సినిమా"కు కాంగ్రెస్ పార్టీయే ప్రొడక్షన్ బాధ్యతలు చూస్తోందని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ ఒక్కటి కాలేవు అన్నారు. కవిత అరెస్టు కాకుండా ఉండేందుకు, తమ పార్టీతో కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేశారు. అయితే, అవినీతికి పాల్పడిన ఆ పార్టీతో తమ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ కలవదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాత్రమే గతంలోనూ, ఇప్పుడు కూడా కలిసి పనిచేశాయని ఆయన పునరుద్ఘాటించారు.కోడెలు మృత్యువాత పడటంపై స్పందించిన బండి సంజయ్వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలలో పెద్ద సంఖ్యలో కోడెలు మృత్యువాత పడటం బాధాకరమని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆలయ కార్యనిర్వహణాధికారితో (ఈవో) చర్చిస్తామని తెలిపారు. గోశాలలో ఉన్న కోడెల సంఖ్యకు అనుగుణంగా వసతులను విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజన్న ఆలయానికి సంబంధించిన నిధులను మాజీ ముఖ్యమంత్రి ఇతర అవసరాలకు ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలు మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని బండి సంజయ్ విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధం ఇంకా కొనసాగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టించే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని వ్యాఖ్యానించారు.

## వాట్సాప్ ద్వారా ఏపీ డీఎస్సీ హాల్ టికెట్లు.. అభ్యర్థులకు మంత్రి లోకేశ్ కీలక సందేశం

ఏపీ మెగా డీఎస్సీకి సంబంధించిన హాల్ టికెట్లు విడుదలైన విషయం తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏపీ డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ %ఖ్ట్రజూ:// ఎంవ.ఖజూ.ప్ర్రశీజ.జుఅ% ద్వారా తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అయితే, అభ్యర్థులకు వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించారు. దీనికోసం అభ్యర్థులు 95523 00009కు మెసేజ్ చేస్తే సరిపోతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ అభ్యర్థులకు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల తమ నియబద్ధత నెరవేరిందని, డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని మంత్రి కోరారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. "ప్రియమైన అభ్యర్థులారా! మెగా డీఎస్సీ-2025 హాల్ టికెట్లను %ఖ్ట్రజూ:// ఎంవ.ఖజూ.ప్ర్రశీజ.జుఅ% నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే 95523 00009 నంబర్‌లో మా %ఔట్ఘ్రాజూజూ% సర్వీస్ ద్వారా కూడా వాటిని పొందవచ్చు. నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. ఇప్పుడు మీ వంతు వచ్చింది!

# గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ: ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, ఈ గోశాలల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధార్మిక సంస్థలు, సేవా సంఘాలను భాగస్వాములను చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# యుద్ధ విషయాల్లో పారదర్శకత అవసరమ

భారత వాయుసేనకు అవసరమైన ఫైటర్ జెట్లు, ఆయుధ సంపత్తిని సకాలంలో సమకూర్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. కీలకమైన "ఆపరేషన్ సిందూర్" సమయంలో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో దేశ ప్రజలకు స్పష్టంగా వివరించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని ఆయన అన్నారు. రక్షణ వ్యవహారాల్లో పారదర్శకత ఉండాలని, విజయాలతో పాటు ఎదురైన సవాళ్లను కూడా ప్రజల ముందుంచాలని ఆయన సూచించారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ పలు కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "రఫేల్ యుద్ధ విమానాలు కూలిపోయాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించినప్పుడు, కొందరు ఆయనను దేశ వ్యతిరేకిగా చిత్రీకరించారు. అయితే, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) స్వయంగా ఒక ఇంటర్వ్యూలో రఫేల్ విమానాలు కూలిన విషయాన్ని అంగీకరించారు. మరి ఇప్పుడు సీడీఎస్ వ్యాఖ్యలపై ఏమంటారు? ఆయనను కూడా దేశ వ్యతిరేకి అంటారా?" అని నిలదీశారు.ఆపరేషన్ సింధూర్ వివరాలను వెల్లడించాలని కోరుతూ, పాకిస్థాన్‌కు చెందిన ఎన్ని ఫైటర్ జెట్లు కూలిపోయాయో కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "దేశంలో తగినన్ని యుద్ధ విమానాలు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన విషయం. ఇది దేశ భద్రతకు ఎంతమాత్రం మంచిది కాదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి రాజకీయం చేయడం లేదని, దేశ ప్రయోజనాల దృష్ట్యానే తాము మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు.యుద్ధానికి సంబంధించిన విషయాలను రహస్యంగా ఉంచాల్సిన అవసరం లేదని, వాస్తవాలను ప్రపంచానికి, దేశ ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. "కేవలం విజయాలను మాత్రమే కాకుండా, ఆపరేషన్లలో ఎదురైన లోటుపాట్లను, నష్టాలను కూడా ప్రజలకు వివరించాలి. అప్పుడే ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది" అని ఆయన హితవు పలికారు. వాయుసేనను పటిష్టం చేయడం, వారికి అవసరమైన ఆయుధాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సకాలంలో అందించడం కేంద్ర ప్రభుత్వ ప్రాథమిక విధి అని ఆయన గుర్తుచేశారు.

# మిస్ వరల్డ్ 2025 కిరీటం థాయ్‌లాండ్ సుందరి సొంతం.. ఓపల్ భావోద్వేగం

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ అందాల పోటీల్లో ఈ ఏడాది థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత చువాంగ్ విజేతగా నిలిచారు. తన పేరును ప్రకటించగానే ఓపల్ సుచాత భావోద్వేగానికి లోనయ్యారు. 2025 సంవత్సరానికి గాను ప్రపంచ సుందరి కిరీటాన్ని ఆమె కైవసం చేసుకున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు పాల్గొన్నారు.గత సంవత్సరం (2024) మిస్ వరల్డ్‌గా నిలిచిన క్రిస్టినా పిజ్కోవా, 72వ ప్రపంచ సుందరి ఓపల్ సుచాత చువాంగ్‌కు సంప్రదాయబద్ధంగా కిరీటాన్ని అలంకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలో పోలెండ్ దేశానికి చెందిన యువతులు రెండు ప్రధాన స్థానాల్లో నిలవడం గమనార్హం. ఫస్ట్ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్ నిలవగా, సెకండ్ రన్నర్ అప్‌గా మిస్ పోలాండ్ నిలిచారు. మూడో రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు.మిస్ వరల్డ్‌గా ఎంపికైన ఓపల్ సుచాతకు రూ. 8.5 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నారు. సుచాత థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించారు.

# పాక్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ షీల్డ్'..

దేశ భద్రతా సన్నద్ధతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా.. పాకిస్థాన్ తో సరిహద్దులను పంచుకుంటున్న పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో శనివారం 'ఆపరేషన్ షీల్డ్' పేరిట పౌర రక్షణ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. ఈ విన్యాసాలు సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.ముఖ్యంగా పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, జమ్మూకశ్మీర్, హర్యానా మరియు చండీగఢ్‌లలోని సరిహద్దుకు సమీప ప్రాంతాలు, పరాయి దేశాల నుంచి ముప్పు ఎక్కువగా ఉండే ప్రదేశాలపై దృష్టి సారించి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఈ డ్రిల్స్‌ను మే 29న నిర్వహించాలని తొలుత భావించినప్పటికీ, పరిపాలనాపరమైన కారణాల వల్ల వాయిదా వేశారు. ఈ నెల 7న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇలాంటి మాక్ డ్రిల్‌లో గుర్తించిన కొన్ని కీలక లోపాలను సరిదిద్దడం, సంసిద్ధతను పెంచడం ఈ తాజా విన్యాసాల ముఖ్య ఉద్దేశమని మే 29న విడుదల చేసిన ప్రభుత్వ ప్రకటన స్పష్టం చేసింది.'ఆపరేషన్ షీల్డ్' ద్వారా శత్రువుల దాడులు జరిగినప్పుడు అనుసరించాల్సిన పద్ధతులను పరీక్షిస్తారు. ఇందులో భాగంగా వైమానిక దాడి సైరన్‌లు మోగించడం, బ్లాక్‌అవుట్ నిబంధనలు పాటించడం, వివిధ అత్యవసర ప్రతిస్పందన చర్యలను అమలు చేయడం వంటివి ఉంటాయి. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి), అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) సమీపంలోని సున్నితమైన జిల్లాల్లో బాహ్యశక్తుల నుంచి ముప్పు ఎదురైతే ఎలా స్పందించాలో నిజ సమయ(రియల్ టైమ్) దృశ్యాలను ఈ డ్రిల్స్ ద్వారా పునఃసృష్టిస్తారు.

# మహేశ్ గౌడ్ వి చిల్లర వ్యాఖ్యలు: హరీశ్ రావు

బీఆర్ఎస్ మాజీ నేత, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తో హరీశ్ రావు రహస్యంగా భేటీ అయ్యారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చేసిన ఆరోపణలు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిటీ నోటీసులు జారీ చేసిన తర్వాత ఈటల, హరీశ్ భేటీ అయ్యారని, అదే సమయంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తో ఫోన్ లో చర్చలు జరిపారని కూడా మహేశ్ గౌడ్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తాజాగా స్పందించారు. పీసీసీ చీఫ్ హోదాలో మహేశ్ గౌడ్ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నేరుగా ఎదుర్కోలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, ఇది సిగ్గుచేటని హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.'విలువలకు తిలోదకాలు ఇచ్చి, రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్ధాలు నిజం అయిపోవు. పెళ్ళిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప మీరు ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, మా పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ వ్యక్తిగతంగా కలిసింది లేదు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను. ఇలాంటి ఆరోపణలు మానుకొని స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్ కు సూచిస్తున్నాం" అంటూ హరీశ్ రావు 'ఎక్స్' లో పోస్ట్ పెట్టారు.